


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 225 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 21 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :225 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 21 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక **PEN POWER TELUGU DAILY** ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 225 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 21 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :225 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 21 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# చంద్రబాబు చిన్న పిల్లాడు చెప్పినా వింటారు

**చంద్రబాబు నిజమైన టైమ్ ట్రావెలర్.. ఎవరైనా అంగీకరించాల్సిందే!: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు**

- చంద్రబాబు జన్మదినం
- అసెంబ్లీ హాల్ లో చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ
- హాజరైన రఘురామకృష్ణరాజు
- చంద్రబాబు భవిష్యత్తును ముందుగానే ఊహించగలరని కితాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ హాల్ లో జరిగిన చంద్రబాబు ప్రసంగాల పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు విజన్‌ను ఎంతటి వ్యతిరేకులైనా అంగీకరించాల్సిందేనని అన్నారు. భవిష్యత్తును ముందుగానే ఊహించగల నిజమైన 'టైమ్ ట్రావెలర్' చంద్రబాబు అని అభివర్ణించారు. మహాత్మా గాంధీలోని ఓర్పు, సుభాష్ చంద్రబోస్‌లోని విప్లవ ధోరణి చంద్రబాబులో కనిపిస్తాయని, అయితే సహనం, ఓర్పు ఎక్కువగా ప్రదర్శిస్తూ అప్పుడప్పుడు విప్లవ స్ఫూర్తిని కూడా చూపిస్తారని వ్యాఖ్యానించారు. విదేశాల్లో ఉన్నా కూడా వీడియో, టెలికాన్ఫరెన్సుల ద్వారా రాష్ట్ర వ్యవహారాలను సమీక్షిస్తారని, ఆయన పనితీరు అలాంటిదని రఘురామ వివరించారు. ఇంతటి గొప్ప నాయకుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం ఆలస్యమైనా, ఇప్పుడు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విజనరీ లీడర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వెల్లడించారు. చంద్రబాబు తత్వాన్ని అర్థం చేసుకున్న వారు ఎవరైనా గొప్పగా రాణిస్తారని ఆయన అన్నారు. దురభిమానులు కాకుండా, మంచి అభిమానులు కలిగిన ఏకైక నాయకుడు చంద్రబాబు అని తాను చాలామందికి చెప్పానని వివరించారు. పార్టీలోని నాయకులంతా చంద్రబాబు వ్యక్తిత్వాన్ని ప్రేమిస్తారని పేర్కొన్నారు. చంద్రబాబుకు సమయపాలనపై అంత పట్టింపు ఉండదేమోనని తాను కూడా మొదట్లో భావించానని, కానీ దాని వెనుక ఉన్న కారణాన్ని తర్వాత గ్రహించానని రఘురామ తెలిపారు. చిన్నవారు చెప్పే కొత్త విషయాలను సైతం ఎంతో శ్రద్ధగా వింటారని, ఆ క్రమంలో సమయాన్ని కూడా మరచిపోతారని, ఆయనొక నిత్య విద్యార్థి అని కొనియాడారు. ఈ నేర్చుకునే తత్వం వల్ల ఒకరిద్దరికి సమయం విషయంలో ఇబ్బంది కలిగినా, రాష్ట్రానికి మాత్రం భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.



## చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- చంద్రబాబు పుట్టినరోజు
- విషెస్ తెలియజేసిన కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి కేంద్ర సహాయ మంత్రి, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. అమెరికాలో చాలామందికి చంద్రబాబు ఫీజులు కడుతుంటారని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించేందుకు వెళ్లిన ఎంతో మంది తెలుగు విద్యార్థులకు చంద్రబాబు ఆర్థికంగా అండగా నిలిచారని, వారి ఫీజులు చెల్లించి ఆదుకున్నారని పెమ్మసాని పేర్కొన్నారు. అయితే, ఈ సహాయం గురించి చాలామందికి తెలియదని, ఒకరిద్దరికి మాత్రమే తెలుసని అన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పెమ్మసాని ఈ విషయాలు వెల్లడించారు..ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... చంద్రబాబు కేవలం రాజకీయ నాయకుడే కాదని, ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన మార్గదర్శి అని కొనియాడారు. ముఖ్యంగా అమెరికాలో చదువుకోవాలనే ఆశతో వచ్చి, ఎవరైనా ఆర్థిక

వివరాలు 2లో..



## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

**మనోడికి సండే రోజు చేపల వేట అదిరిపోయింది!**

- రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ జాలరికి భారీ చేప దొరికిన వైనం
- భారీ చేపను చూసేందుకు తండోపతండలుగా తరలివస్తున్న ప్రజలు

పెన్ పవర్ డెస్క్:రోజూలాగే జీవనోపాధి కోసం మిడ్ మానేరు జలాశయంలో చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడికి ఊహించని అనుభవం ఎదు రైంది. వల లాగుతుండగా అది విపరీతంగా బరువుగా అనిపించడంతో మొదట ఆందోళన చెందినా, ఒడ్డుకు చేర్చాక అందులోని భారీ చేపను చూసి ఆశ్చర్యపోయాడు.

వివరాలు 2లో..



## ధైర్యం, సత్యాన్ని వారసత్వంగా పొందా..

**ఎక్స్ లో రాహుల్‌గాంధీ పోస్ట్**

పెన్ పవర్ డెస్క్: భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారతీయులకు అణచివేతను ఎదిరించి, స్వాతంత్ర్యాన్ని సాధించే ధైర్యాన్ని ఇచ్చారని.. అదే ఆయన గొప్ప వారసత్వమని కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ అన్నారు. తన ముత్తాత(నెహ్రూ) నుంచి తాను కూడా 'సత్యం, ధైర్యం'ను వారసత్వంగా పొందానని చెప్పారు. కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్‌తో పోడ్ కాస్ట్ తరహాలో తాను చేసిన చర్చను రాహుల్ గాంధీ శనివారం తన 'ఎక్స్' ఖాతాలో, యూట్యూబ్ చానెల్ లో పోస్ట్ చేశారు."నెహ్రూ మనకు రాజకీయాలు నేర్పలేదు. భయాన్ని ఎదిరించి

వివరాలు 2లో..

## నాన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు..

**చంద్రబాబుకు లోకేశ్ బర్త్‌డే విషెస్**



పెన్ పవర్ డెస్క్:వజ్రోత్సవ (75వ) పుట్టిన రోజు జరుపుకుంటున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సీబీఎన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా చంద్రబాబునాయుడికి ఆయన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "నాన్నగారికి శుభాకాంక్షలు. నా స్ఫూర్తి

వివరాలు 2లో..

## కుష్బూ ఎక్స్ అకౌంట్ ను హ్యాక్ చేశారు!

- కుష్బూ ఎక్స్ అకౌంట్ లో విదేశీ భాషలో ట్వీట్లు
- ఇన్ స్టాగ్రామ్ ద్వారా అందరికీ ఈ విషయం తెలియజేసిన కుష్బూ
- 9 గంటలకు పైగా తాను ఎక్స్ లోకి లాగిన్ కాలేకపోతున్నానని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు కుష్బూ సుందర్ తన సోషల్ మీడియా ఖాతా విషయంలో ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. తన ట్విట్టర్ (ప్రస్తుతం ఎక్స్) ఖాతా హ్యాకింగ్‌కు గురైందని, దానిని పునరుద్ధరించడంలో సహాయం చేయాలని ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అత్యవసర విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామం ఆమె అభిమానుల్లో, అనుచరుల్లో ఆందోళన రేకెత్తించింది. ప్రస్తుతం ఆమె ఎక్స్ ఖాతాలో విదేశీ భాషలో పలు ట్వీట్లు

వివరాలు 2లో..

## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- చంద్రబాబు పుట్టినరోజు
- సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా చంద్రబాబుకు బర్త్ డే విషెస్
- ట్వీట్లు చేసిన రేవంత్ రెడ్డి, షర్మిల



పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం, తెలుగుదేశం పార్టీ జాతీ య అధినేత చంద్రబాబు నేడు (ఏప్రిల్ 20) పుట్టినరోజు జరుపు కుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
"ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు గారికి

వివరాలు 2లో..

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- ప్రైవేట్ బస్ ఓనర్లలో కొందరు చేతకానివాళ్లు ఉన్నారంటూ జేసీ తీవ్ర వ్యాఖ్యలు
- అలాంటి అసమర్థులే బస్సులు లీజుకు ఇస్తుంటారని వ్యాఖ్యలు
- లీజుకు ఇచ్చిన బస్సులు అనంతపురం జిల్లాలో తిరగనివ్వబోమని హెచ్చరిక
- సొంత బస్సులైతేనే తిరగనిస్తామని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్: ప్రైవేట్ బస్సులను లీజుకు ఇచ్చే పద్ధతిపై టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కొందరు ప్రైవేట్ బస్సు యాజమాన్యాల తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ బస్సు యజమానులు నిర్వహించిన సమావేశాన్ని ప్రస్తావిస్తూ, తనను ఆ సమావేశానికి పిలవకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి ఆహ్వానించకపోయినా తనకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు.

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

- ఏపీ సీఎం చంద్రబాబు 75వ పుట్టినరోజు
- మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు బర్త్‌డే వేడుకలు
- 75 కిలోల కేక్ కట్ చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు
- హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో సంబరాలు

వివరాలు 2లో..



## జమ్మూ, కాశ్మీర్‌లో వానల బీభత్సం.. విరిగిపడిన కొండచరియలు.. ముగ్గురు సజీవ సమాధి



పెన్ పవర్ డెస్క్:జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. ఆదివారం (ఏప్రిల్20) తెల్లవారు జామున రాంబన్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించాయి. నష్రీ, బనిహాల్ ప్రాంతాల మధ్య దాదాపు 12చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. సమీప ప్రాంతాలు బురదల్లో చిక్కుకుపోయాయి. జమ్మూ, శ్రీగర్ హైవేపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

వివరాలు 2లో..




## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం.. పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ

పెన్ పవర్ డెస్క్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ ఘటన చర్చనీయాంశమైంది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మల్లం గ్రామంలో దళితులపై గ్రామ బహిష్కరణ విధిస్తూ అగ్రవర్ణాల కుల పెద్దలు హుకుం జారీ చేశారు. గ్రామంలో ఉన్న షాపులు, హొటళ్లలో ఏ విధమైన వస్తువులను దళితులకు విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు హుకుం జారీ చేశాయి. ఏప్రిల్16వ తారీఖున గ్రామంలో అగ్రవర్ణానికి చెందిన వారి ఇంటి దగ్గర కరెంటు పని చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై పల్లపు సురేష్ అనే వ్యక్తి మృతి చెందాడు. పల్లపు సురేష్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ మల్లం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### క్రాస్ రోడ్స్ లో అవంతి.. ఎటు చూసినా బాబాయ్ కి ఇబ్బందులేనా?

వైసీపీకి మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత ప్రస్తుతం రాజకీయంగా ఖాళీగానే ఉన్నారు. ఆయన తన విద్యాసంస్థలను చూసుకోవడానికే పరిమితయ్యారు. అయితే ఆయన వైసీపీకి రాజీనామా చేసి నెలలు గడుస్తున్నా ఏ పార్టీలో చేర్చుకోవడానికి ఎవరూ ఇష్టపడటం లేదు. కానీ అవంతి ట్రయల్స్ మాత్రం ఆపడం లేదు. చివరకు కార్పొరేటర్ గా ఉన్న తన కుమార్తె ను కూడా ఇటీవల మేయర్ పై అవిశ్వాసం తీర్మానం సందర్భంగా రాజీనామా చేయించారు. అయినా సరే అవంతి శ్రీనివాస్ ను మాత్రం ఎవరూ నమ్మడం లేదు. ఆయన మళ్లీ తమ పార్టీలోకి వస్తే రాజకీయంగా ఇబ్బందులే తప్ప అనవసరమన్న అభిప్రాయానికి వచ్చినట్లుంది.

**వైసీపీకి రాజీనామా చేసి...**

వైసీపీకి ఎందుకు రాజీనామా చేశారని అడిగితే తనకు ప్రాధాన్యత వైసీపీ లో లభించలేదని అవంతి శ్రీనివాస్ చెప్పారు. అయితే ఆయన జీవితంలో తొలిసారి మంత్రి అయింది వైసీపీ ప్రభుత్వంలోనే అన్న సంగతి మరచిపోయారు. పార్టీని వీడాలనుకుని ఫిక్స్ అయినప్పుడు ఏదో ఒక ఆరోపణ చేయడం తప్పించి గతంలో రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఏ పార్టీ అయినా ఇంత ప్రయారిటీ అవంతి శ్రీనివాస్ కు ఇచ్చిందా? అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. అందుకే ఆయన చేసిన ఆరోపణలకు వాల్యూ లేకుండా పోయిందని, ఆయన ఎటు గాలి ఉంటే అటు.. ఎక్కడ అధికారం ఉంటే అటువైపు తిరిగే ప్రొద్దతిరుగుడు పువ్వులా ఉన్నారంటూ ఆయనపై తీవ్రమైన విమర్శలు వినపడుతున్నాయి.

**జనసేనలో చేరాలన్నా...**

వైసీపీకి రాజీనామా చేసిన తర్వాత అవంతి శ్రీనివాస్ జనసేనలో చేరేందుకు ప్రయత్నించారని సమాచారం. అయితే అక్కడ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదని తెలిసింది. అవంతి శ్రీనివాస్ చేరికకు విశాఖ జనసేన నేతలతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు కూడా అభ్యంతరం తెలిపారు. దీంతో ఆయన చేరికకు రెడ్ సిగ్నల్ పడటంతో ఇక అవంతి శ్రీనివాస్ ఖాళీగానే కూర్చున్నారు. సమయం వచ్చినప్పుడు వారే పిలుస్తారులే అన్న ధీమాతో ఉన్నారు. క్యాస్ట్, క్యాష్ వంటి క్వాలిఫికేషన్లు పుష్కలంగా ఉన్న తనను ఏ పార్టీ అయినా తీసుకుంటుందన్న నమ్మకంతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాకపోయినా మళ్లీ పార్లమెంటు సభ్యుడిగానైనా పోటీ చేసే అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు.

**క్యాడర్ మాత్రం...**

రెండున్నరేళ్లు మంత్రి పదవిలో ఉన్న అవంతి శ్రీనివాస్ టీడీపీపైనా, జనసేన పైన చేసిన కామెంట్స్ ను ఇప్పుడు రీపోస్ట్ చేస్తున్నారు ఆ పార్టీ అభిమానులు. ఇటువంటి నేతలను చేర్చుకోవద్దంటూ సోషల్ మీడియాలో కూడా నేతలకు సందేశాలను పంపుతున్నారు. అంతే కాదు రేపు మళ్లీ అధికారం పోతే అవంతి శ్రీనివాస్ లాంటి వాళ్లు ఉండరని, అందుకే వారిని దరి చేరనివ్వవద్దని కోరుతున్నారు. కానీ అవంతి శ్రీనివాస్ మాత్రం తాను త్వరలోనే జనసేనలో చేరతానని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానిస్తున్నారు. 2014 ఎన్నికల్లో అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ నుంచి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. అంతకు ముందు ప్రజారాజ్యం పార్టీలోనూ ఆయన 2009 లో ఎమ్మెల్యేగా ప్రజారాజ్యం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత వైసీపీలో చేరి రాజీనామా చేసి ఖాళీగానే ఉన్నారు. మరి అవంతిని ఎవరు చేర్చుకుంటారన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు.

# చంద్రబాబు గురించి ఈ విషయం ఒకరిద్దరికే తెలుసు

- మొదటి పేజి తరువాయి

ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు తెలిస్తే చంద్రబాబు వెంటనే స్పందించేవారని తెలిపారు. అనేక మంది విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించి వారి చదువులకు ఆటంకం కలగకుండా చూశారని వివరించారు. ఇది ఆయన సేవా దృక్పథానికి, విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమని అన్నారు. అంతేకాకుండా, చంద్రబాబును 'నిలువెత్తు నిఘంటువు' గా అభివర్ణించిన పెమ్మసాని, ఆయన నుంచి తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, ముఖ్యంగా అమెరికాలో స్థిరపడే సమయంలో ఆ స్ఫూర్తి ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. అమరావతి వంటి బృహత్తర ప్రాజెక్టును చేపట్టాలనే సంకల్పం, శ్రమదానం, జన్మభూమి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం వంటివి ఆయన దార్శనికతకు నిదర్శనాలని కొనియాడారు. ఔటర్ రింగ్ రోడ్డు వెడల్పు విషయంలో చంద్రబాబు దూరదృష్టిని పెమ్మసాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేంద్రం 70 మీటర్ల వెడల్పుకు అనుమతిస్తే, భవిష్యత్ అవసరాల దృష్ట్యా దాన్ని 140 మీటర్లకు పెంచాలని చంద్రబాబు పట్టుబట్టారని, ఇందుకోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో అర్ధరాత్రి ఒంటిగంటకు సమావేశమై ఒప్పించారని గుర్తు చేసుకున్నారు.

ఇలాంటి ముందుచూపు, పట్టుదల తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పెమ్మసాని

చంద్రశేఖర్ పేర్కొన్నారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆయన ప్రసంగాలతో కూడిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం ఇవాళ ఏపీ అసెంబ్లీ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూనే పైవ్యాఖ్యలు చేశారు.

## కుష్బూ ఎక్స్ అకౌంట్ ను హ్యాక్ చేశారు!

- మొదటి పేజి తరువాయి

దర్శనమిస్తున్నాయి కుష్బూ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. "నా ట్విట్టర్ ఖాతా హ్యాకింగ్ కు గురైంది. దానిని ఎలా పునరుద్ధరించాలో ఎవరికైనా తెలిస్తే, దయచేసి చెప్పండి. ఇది చాలా అత్యవసరం" అని ఆమె తన పోస్టులో రాశారు. గత తొమ్మిది గంటలకు పైగా తాను తన ట్విట్టర్ ఖాతాలోకి లాగిన్ కాలేకపోతున్నానని ఆమె వివరించారు. "నా ఐడీ, పాస్‌వర్డ్ పనిచేయడం లేదు. ఎన్నిసార్లు ప్రయత్నించినా లాగిన్ అవ్వడం కుదరడం లేదు. నా ట్విట్టర్ పేజీలో ఎలాంటి పోస్టులు పెట్టలేకపోతున్నాను... అప్‌డేట్ చేయలేకపోతున్నాను" అని ఖుష్బూ పేర్కొన్నారు. ఖాతాను తిరిగి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నానని, ఒకవేళ తన ఖాతా నుంచి ఏవైనా అసాధారణమైన పోస్టులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే తనకు తెలియజేయాలని ఆమె కోరారు. "అప్పటి వరకు, నేను ఇన్‌స్టాగ్రామ్‌లో అందుబాటులో ఉంటాను" అని ఆమె తెలిపారు.

ఖుష్బూ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే అది వైరల్‌గా మారింది. అభిమానులు, అనుచరులు ఆమెకు మద్దతు తెలుపుతూ, ఖాతాను తిరిగి పొందేందుకు పలు సూచనలు ఇస్తూ కామెంట్లు చేస్తున్నారు.కొన్ని వారాల క్రితమే మరో ప్రముఖ నటి త్రిష ట్విట్టర్ ఖాతా కూడా ఇలాగే హ్యాకింగ్‌కు గురైన సంగతి తెలిసిందే. అప్పట్లో ఆమె ఖాతా నుంచి క్రిప్టోకరెన్సీకి సంబంధించిన ప్రచార పోస్టులు దర్శనమిచ్చాయి. ఇప్పుడు ఖుష్బూ ఖాతా కూడా హ్యాకర్ల చేతికి చిక్కడంతో, ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఖుష్బూ తన ట్విట్టర్ ఖాతాను పునరుద్ధరించుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, ఆమె ట్విట్టర్ ఖాతా నుంచి వచ్చే ఎలాంటి అనుమానాస్పద పోస్టుల పట్ల అయినా అప్రమత్తంగా ఉండాలని అభిమానులకు, ఫాలోవర్లకు సూచించారు.

## జమ్మూ కాశ్మీర్‌లో వానల బీభత్సం.. విరిగిపడిన కొండచరియలు.. ముగ్గురు సజీవ సమాధి

- మొదటి పేజి తరువాయి

ఈ వరదల్లో ముగ్గురు మృతి చెందారు. దాదాపు 200 మందిని వరదలనుంచిరక్షించారు. రాంబన్‌లోని సెరి బాగ్నా లో మేఘాల విస్ఫోటనం సంభవించింది. దీంతో పెద్ద ఎత్తున వరదలు సంభవించాయి. ఈ వరద్లో అకిబ్ అహ్మద్ ,మొహమ్మద్ సాకిబ్ సహా ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. మరికొందరు గల్లంతై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. %ాణ=ఖీ% బృందాలు సహాయక చర్యలు ముమ్మరం చేశాయి. చంబా సేరిలో ముగ్గురు పిల్లలు వరదల్లో చిక్కుకున్నట్లు వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. %జ్రాఖీ% ,స్థానిక పోలీసు సిబ్బంది, %ాణ=ఖీ% సిబ్బంది ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలు చేపట్టాయి.

జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రహదారి సొరంగం ముందు కొండచరియలు విరిగిపడటంతో సహాయ చర్యలు

తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. భారీ వర్షాలతో నష్రీ బనిహాల్ మధ్య ప్రాంతం అత్యధికంగా ప్రభావితం అయింది. పంథియాల్ సమీపంలోని రోడ్డులో ఒక భాగం పూర్తిగా కొట్టుకుపోయింది. కాశ్మీర్‌ను దేశంలోని మిగిలిన ప్రాంతాలతో కలిపే ఏకైక రహదారి, 250 కిలోమీటర్ల కీలకమైన హైవే వెంట వందలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. చిక్కుకుపోయిన వారందరినీ సురక్షితంగా తరలించారు. వాతావరణం మెరుగుపడి రోడ్డు పునరుద్ధరించబడే వరకు ప్రయాణికులు ఆ మార్గంలో వెళ్లకూడదని హెచ్చరించారు.

## ఏపీ, తెలంగాణలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీబీఎన్ జన్మదిన వేడుకలను టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో నేతలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే పార్టీ ఆఫీసుల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్నారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు చంద్రబాబు బర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏకంగా 75 కిలోల కేక్ ను కట్ చేయడం విశేషం. ఈ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి అచ్చెన్నాయుడు, వర్ల రామయ్య, అశోక్ బాబు, టీడీ జనార్ధన్, ఏవీ రమణ, నన్నపనేని రాజకుమారి, వీవీవీ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజినరీ లీడర్ చంద్రన్న పేరిట ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను నేతలు వీక్షించారు. హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ ట్రస్టు

భవన్‌లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఏపీ మాజీ మంత్రి సోమిరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు నర్సిరెడ్డి, పార్టీ నేత అరవింద్ కుమార్ గౌడ్, నందమూరి సుహాసిని హాజరయ్యారు.

అటు తిరుమల అలిపిరి మార్గంలో కూడా టీడీపీ కార్యకర్తలు ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఇక చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ వెల్లువెత్తుతున్నాయి. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ధైర్యం, సత్యాన్ని వారసత్వంగా పొందా..

- మొదటి పేజి తరువాయి

సత్యం కోసం నిలబడాలని నేర్పారు" అని తెలిపారు. "నెహ్రూ కేవలం రాజకీయవేత్త మాత్రమే కాదు.ఆయన ఒక అన్వేషకుడు, ఆలోచనాపరుడు. ప్రమాదంలోకి నవ్వుతూ నడిచి, మరింత బలంగా బయటకు వచ్చిన వ్యక్తి. అందుకే అన్వేషించడం, ప్రశ్నించడం, ఆసక్తితో పరిశీలించడం వంటివి నా రక్తంలోనే ఉన్నాయి" అని రాహుల్ పేర్కొన్నారు. నెహ్రూ గురించి తన నాన్నమ్మ, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చెప్పిన విషయాలనూ ఆయన గుర్తు చేసుకున్నారు. "నెహ్రూతోపాటు గాంధీ, అంబేద్కర్, పటేల్, బోస్ వంటి మహనీయులు కూడా భయాన్ని ఎలా జయించాలన్నది మనకు నేర్పారు. గాంధీ సత్యం తప్ప మరేమీ లేకుండా బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించారు.

మీరు కూడా అహింసకు కట్టుబడి ఉంటే, సత్యమే మీ ఏకైక ఆయుధం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. "నేడు ఇండియాలో సత్యం ప్రమాదంలో పడింది. అందుకే నేను దాని కోసమే నిలబడాలని నిర్ణయించుకున్నాను. అందుకోసం ఎంత మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధం" అని రాహుల్ తెలిపారు.

## నాన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు..

- మొదటి పేజి తరువాయి

నారా చంద్రబాబు నాయుడు గారూ. వెరీ హ్యాపీ బర్త్ డే" అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌కు ఓ ఆసక్తికర వీడియోను కూడా జోడించారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం.. పిఠాపురంలో దళితులపై గ్రామ బహిష్కరణ

- మొదటి పేజి తరువాయి

గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు ధర్నా చేశారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి నష్టపరిహారంగా సుమారు 2 లక్షల 75 వేల రూపాయలు ఇచ్చేందుకు అంగీకారం జరిగింది. తాము చేయని తప్పుకి నష్టపరిహారం ఎందుకు చెల్లించాలంటూ అగ్రవర్ణాల పెద్దలు సమావేశమయ్యారు. దళితులను దూరం పెట్టాలని, దళితులకు ఏ విధమైన సాయం చేయకూడదని తీర్మానించారు. గ్రామంలో ఉన్న దళితులకు ఏ విధమైన వస్తువులను విక్రయించరాదంటూ అగ్రవర్ణాలు తీర్మానించాయి. ఈ తీర్మానం మీరితే వారి పైన కూడా చర్యలు తీసుకుంటామని వ్యాపారులను అగ్ర కుల పెద్దలు హెచ్చరించారు. దీంతో.. నిన్నటి నుంచి దళితులకు ఏ విధమైన వస్తువులను, తినుబండారాలను అమ్మకుండా షాపులు యజమానులు అమానుషంగా ప్రవర్తించారు. ఈ ఘటన సభ్య సమాజం సిగ్గుపడేలా చేసింది. ఇప్పటికీ కుల అహంకార భావనతో ఆంధ్రాలోని గ్రామాలు రగిలిపోతుండటంపై నెటిజన్లు మండిపడ్డారు.

## వలలో పడిన 32.5 కిలోల బొచ్చ చేప

- మొదటి పేజి తరువాయి

ఈ సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... తంగళ్లపల్లి గ్రామానికి చెందిన గోలాడ నరేశ్ అనే మత్స్యకారుడు నిత్యం మిడ్ మానేరు జలాశయంలో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం కూడా యథావిధిగా తన పడవలో జలాశయంలోకి వెళ్లి వల విసిరాడు. కొంత సమయం తర్వాత వల లాగేందుకు ప్రయత్నించగా, అది అసాధారణంగా బరువుగా ఉండటాన్ని గమనించాడు. ఏదో పెద్ద చేపే పడిందని భావించినా, ఇంత బరువు ఉంటుందని ఊహించలేదు. వల చిరిగిపోతుందేమోనన్న భయంతో, ఒంటరిగా లాగడం కష్టమని గ్రహించి, సమీపంలో ఉన్న మరో జాలరి సహాయం తీసుకున్నాడు. ఇద్దరు కలిసి అతి కష్టం మీద వలను ఒడ్డుకు లాగారు. వలలో చిక్కుకున్న భారీ చేపను చూసి నరేశ్‌తో పాటు అక్కడున్నవారు నివ్వెరపోయారు. అది భారీ సైజులో ఉన్న 'బొచ్చ' చేప. వెంటనే ఆ చేపను తూకం వేయగా, అది సరిగ్గా 32.5 కిలోల బరువు తూగింది. సాధారణంగా మిడ్ మానేరులో 5 నుంచి 10 కిలోల చేపలు దొరుకుతాయని, కానీ ఇంత పెద్ద చేప చిక్కడం చాలా అరుదని నరేశ్, ఇతర మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప వార్త క్షణాల్లో చుట్టుపక్కల గ్రామాలకు పాకింది. నరేశ్ ఆ చేపతో దిగిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇంత పెద్ద చేపను చూసేందుకు స్థానికులు, గ్రామస్తులు నరేశ్ ఇంటికి తరలివచ్చారు. సముద్రంలో దొరికేంత పెద్ద చేప తమ మిడ్ మానేరులో లభించడంపై వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ భారీ చేప నరేశ్‌కు నిజంగా జాక్‌పాట్ లాంటిదని పలువురు వ్యాఖ్యానించారు.

## చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, షర్మిల

- మొదటి పేజి తరువాయి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తినివ్వాలని కోరుకుంటున్నాను" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి 75వ జన్మదిన శుభాకాంక్షలు. ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఆనందాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా" అంటూ ఎక్స్ లో పోస్టు చేశారు.

## హైదరాబాదులో ప్రైవేట్ బస్ ఓనర్ల సమావేశం.. తనను పిలవలేదంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ మీటింగ్ పెట్టిన బస్సు ఓనర్లకు ఎవరికీ సరైన అవగాహన లేదని విమర్శించారు.బస్సులను ఎలా నడపాలో తనకు బాగా తెలుసని జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. అయితే, ప్రైవేట్ బస్సు యజమానుల్లో కొందరు చేతకాని వాళ్ళు ఉన్నారని, వారి అసమర్థత కారణంగానే ప్రైవేట్ బస్సు రవాణా రంగం నష్టాలను చవిచూస్తోందని ఆయన ఆరోపించారు. అటువంటి వారే తమ బస్సులను లీజుకు ఇస్తున్నారని విమర్శించారు.బస్సులను లీజుకు ఇచ్చే విధానాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు జేసీ స్పష్టం చేశారు. ముఖ్యంగా, లీజుకు తీసుకున్న బస్సులను అనంతపురం జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ తిరగనివ్వబోమని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. "లీజుకు ఇచ్చిన బండ్లు అనంతపురం జిల్లాలో తిరగడానికి వీల్లేదు. ఎలా తిప్పుతారో చూస్తాం. సొంత బస్సులైతేనే తిరగాలి" అంటూ స్పష్టం చేశారు.హైదరాబాద్‌లో సమావేశమైన బస్సు యజమానుల సంఘం, ముందుగా బస్సులను లీజుకు ఇవ్వకూడదనే అంశంపై స్పష్టమైన తీర్మానం చేయాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ తర్వాతే ఇతర విషయాల గురించి మాట్లాడాలని సూచించారు. బస్సు అసోసియేషన్‌లో ఎవరున్నా సరే, లీజు పద్ధతిని మాత్రం అనుమతించకూడదని ఆయన గట్టిగా చెప్పారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు





# పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు

## ఆ.. పల్లెలనే మరచిన నాయకులు
## అబివృద్ధికి ఆమడదూరంలో బిళ్లకూరు పంచాయతీ

కొత్తపేట పెన్ పవర్ ఏప్రియల్ 20

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండల పరిధి లో ఉన్న గ్రామాలు అభివృద్ధి నోచుకోను పరిస్థితిని నెలకొంది. కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత రెవెన్యూ డివిజన్ గా కొత్తపేట కు రావడం తో గ్రామీణ ప్రజలు మన బతుకులలో కొత్త వెలుగులు వస్తాయి అనుకున్న ఆ వెలుగు మాత్రం రాలేదు.ఏడు మండలాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఈ కొత్తపేట గ్రామంలోనే డీఎస్పీ కార్యాలయం, డిఆర్ఓ కార్యాలయం అతి ముఖ్యమైన కార్యాలయాలు కూడా ఈ గ్రామంలోని దర్శనమిస్తాయి. కానీ అత్యంత వెనుకబడిన గ్రామాలు ఈ రెవెన్యూ డివిజన్ కొత్తపేట లోనే ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. బిళ్లకుర్రు గ్రామం అనేది వెనుకబాటు తనానికి మారుపేరుగా చెప్పవచు. సుమారు గా 6.93 చదరపు కిలోమీటర్ల వైశాల్యం,సుమారుగా 5వేల పైనే జనాభా కలిగిన ఈ గ్రామంలో అడుగుపెట్టగానే అనేక సమస్యలతో సమస్యలు దర్శనమిస్తాయి. శిధిలమైన, పాడైపోయిన, వంతెనలు రాళ్లు పైకి లేచిన రోడ్లు,పలు కాలువలలు పైన , డ్రైనేజీల పైన, పంట బోదెల పైన ఉన్న కల్వర్టులు రైలింగ్ లు ఊడిపోయి, వాటి సిమ్మంట్ స్థంబాలు,గోడలు పెచ్చులూడిపోయి ,రక్షణ గోడలు లేని వంతెనలు వీటిని ఆనుకుని ఉన్న రోడ్లు దిగబడిపోయి ఉండడంతో ఆ మాయ ప్రపంచంలో ప్రజలకు జీవించడం అలవాటయింది. గ్రామంలో 75% రోడ్లు శిధిలావస్థకు చేరి, కనీసం మరమ్మత్తులు నోచుకోని రోడ్లు ఉన్నాయంటే దీని అభివృద్ధి ఏమిటో అర్థమవుతుంది, కనీసం త్రాగునీరుకి సంబంధించిన నీటి కుళాయిలులేక ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు, త్రాగునీరు వాటర్ ట్యాంకులుగాని కనీసం 10% కూడా అభివృద్ధి చెందని పరిస్థితి ఈ గ్రామంలో నెలకొంది .ఈ విధంగా ఈ గ్రామ అభివృద్ధి ఏవిధంగా ఉందో చెప్పుకోవచ్చు. పాలకులు మారిన, పరిపాలన మారిన కనీసం ఈ సమస్యలపై దృష్టి పెట్టని నాయకులే కరువాయే. పంచాయితీలోని పలు గ్రామాలు ఇప్పటికీ కూడా కంకర రోడ్లు తప్ప ,కనీసం తారు రోడ్లు కూడా నోచుకోని మారుమూల ప్రదేశాలుఉన్నాయి .కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు అయినా కనీసం రోడ్లమీద గుప్పెడు కంకర కూడా వెయ్యని పరిస్థితి.అటువంటి గ్రామాలలో పంచాయతీ పరిధిలోని కందికట్ల వారి పేట, మట్టపర్తి వారి పాలెం రోడ్డు, ముఖ్య గ్రామాలుగా చెప్పవచు .అదే విధంగా నెల్లివారిపేట నుండి కముజువారిపాలెం వెళ్లే రహదారి డ్రైనేజీ పైనున్న వంతెన, దేగల వారి పాలెం వంతెన దగ్గర ప్రధాన పంట కాలవ ఎడమ ప్రక్కనున్న ఉన్న సుమారుగా ఒక కిలోమీటర్ గల రోడ్డు పూర్తిగా శిధిలమై ప్రమాదాలు ఘటికలు మోగిస్తూ, అత్యంత దారుణంగా ఉన్నవి, కముజువారిపాలెం-నెల్లివారిపేట మురుగు కాలువ పై ఉన్న వంతెన గత 15 సంవత్సరాల కిందటనే వంతెనెకు ఉన్నరైలింగ్, రక్షణ గోడ పెచ్చులూడిపోయి సిమెంటు చువ్వలు బయటికి కనిపిస్తున్నవి, రక్షణ గోడలు లేకుండా ప్రమాదాలు జరిగే సూచనలు కనిపిస్తున్న కనీసం ఈ వంతెనలు గురించి రోడ్ల గురించి పట్టించుకున్న నాధుడే లేడని స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







వంతెనల వద్ద రైలింగ్స్, గోడలు పాడయ్యాయి, రహదారులు దిగబడిపోయాయి. త్రాగునీటి సరఫరా కూడా సరైన విధంగా లేదు. వందలాది మందికి నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కోనసీమ
జిల్లాలో కొత్తగా ఏర్పడిన కొత్తపేట రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్నప్పటికీ, దీనిలోని పలు గ్రామాలు అభివృద్ధి నుంచి చాలా వెనుకబడ్డాయి. ముఖ్యంగా బిళ్లకుర్రు గ్రామం, సుమారు 5 వేల జనాభాతో ఉన్నప్పటికీ, రహదారులు, వంతెనలు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు చాలా దయనీయ స్థితిలో ఉన్నాయి. గ్రామంలో 75% రహదారులు శిధిలావస్థకు చేరాయి. కొన్ని

కందికట్ల వారి పేట, మట్టపర్తివారి పాలెం, నెల్లివారిపేట - కముజువారిపాలెం రహదారి వంటివి ఇంకా కంకర రహదారులే ఉన్నాయి.

దేగల వారి పాలెం వంతెన, కముజువారిపాలెం-నెల్లివారిపేట వంతెన వంటి వంతెనలు శిధిలమై ప్రమాదకరంగా మారాయి. ప్రజలు పాలకుల నుంచి కనీస స్పందన రాకపోవడంతో తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

## నేడు యధావిధిగా కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ - కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఏప్రియల్ 20:**
ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార కోసం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఏప్రియల్ 21 వ తేదీ సోమవారం యధావిధిగా కలక్టరేట్, డివిజన్, మండల కేంద్రంలో, మున్సిపల్ కార్పొరేషన్ పురపాలక సంఘం పరిధిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్ , మండల కేంద్రంలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, డివిజన్ మండల, మున్సిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు: రాష్ట్ర మంత్రి నిమ్మల





**చంద్రబాబు నేతృత్వంలో పని చేయడం మా అదృష్టం**

**మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**

**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్, ఏప్రిల్ -20 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మిషనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, రాష్ట్రం ఆవిర్భావం నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు చరిత్ర రాస్తే సగం చంద్రబాబు అధ్యాయాలే ఉంటాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆయన కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు పేదలకు పలు సేవా కార్యక్రమాలను మంత్రి రామానాయుడు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజల తరపున చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 106వ రక్తదాన శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. నిరుపేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు బియ్యం దుప్పటి వంటివి అందజేశారు. అందరికీ ఫ్రూటీ ప్యాకెట్లు పంచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో పని చేయడం మా అదృష్టం అన్నారు.నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఆయన సాధించలేనివి, దాటని మైలురాళ్ళు లేవన్నారు.

గవర్నెన్స్ లో, టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించిన తొలి నేత ముఖ్యమంత్రి చంద్రబాబు తనదైన ముద్ర వేసుకున్నారు అన్నారు.చంద్రబాబు పాలనలో పోలవరం ప్రాజెక్టు ,పోలవరం-బనకచర్ల పూర్తితో రాష్ట్రం కరువు రహిత రాష్ట్రంగా మారుతుందని సంతోషం వ్యక్తం చేశారు జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాల గాడిలో పెడుతూ ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న చంద్రబాబు అందరికీ ఆదర్శనీయం అన్నారు.చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళుతూ మంచి పాలన అందిస్తున్నారన్నారు.

**నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబు..**

నవ్యాంధ్ర సృష్టికర్త, పాలన దక్షిత, రాజకీయాల్లో కీలక నేతగా కార్యదీక్షపరుడిగా ఘనత వహించిన కీర్తి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుంది అని మాజీ ఎమ్మెల్సీ అంగర రామ మోహన్ అన్నారు. మంత్రి నిమ్మలతో కలిసి చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ రాజకీయాల్లో కీలకపాత్ర వహించారన్నారు. కూటమి అధికారంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.

మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు, ఉనమట్ల ఖబర్ది, బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి, తులా రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, బొప్పన హరికిషోర్, పాలవలస తులసిరావు, పీతల శ్రీనివాస్, బిరుదు కోట శేఖర్, ధనాన్ని సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల కు స్టడీ చైర్స్ అందించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:20:**ఏలూరు జిల్లా దెందులూరు రాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దెందులూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో విజన్ - 2047 సహా రాష్ట్ర అభివృద్ధి అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన 8 మంది దెందులూరు జెడ్పీ హై స్కూల్ విద్యార్థులకు దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా స్టడీ చైర్స్ ను అందించి విద్యార్థులను అభినందించారు



## జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో అగ్నిమాపక సిబ్బంది అవగాహనా సదస్సు




**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:20:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో త్రివేణి కాలేజీ దగ్గర గుండా బత్తుల వారి వీధిలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన సదస్సు మహిళలకు వంట చేసుకునే టైంలో గ్యాస్ బండ లీక్ అవ్వడం ద్వారా జరిగే విపత్తులకు ఎలా ఎదుర్కోవాలి అని విషయాలను అగ్నిమాపక సిబ్బంది ప్రజలకు తెలపడం జరిగినది దీని ద్వారా ప్రజలకు మరింత అవగాహన కలుగుతుందని ఏడు రోజుల నుండి అవగాహన సదస్సు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈరోజు చివర రోజుగా గుండా బత్తుల వారి వీధిలో ప్రజలకు అవగాహన సదస్సు తెలపడం జరిగినది అని అంటున్న అగ్నిమాపక సిబ్బంది.

## ఎంపీ సానా కార్యాలయం లో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని,కాకినాడలోగల రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎం.పి సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు దేవాలయాల్లో, చర్చుల్లో, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. అలాగే పేదలకూ,అనాథ ఆశ్రమాలకూ పండ్ల పంపిణీ చేయడం జరిగింది.

క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని,అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకల్లో భాగస్వామ్యం అయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జెడ్పి ప్రతిపక్ష నాయకుడు తోట నవీన్, మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని), సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వర రావు, మాజీ జడ్పిటిసి కాకర్ల చలపతి, న్యూటన్ ఆనంద్, వెన్నపు చక్రదర్ రావు, సీతయ్యదొర, బోళ్ల కృష్ణమోహన్, బిజెపి నాయకులు కర్రీ సత్యనారాయణ రాజు, సంగాని బంగార్రాజు, కాలకూరి నాగేశ్వరరావు, కలుపు దుర్గ ప్రసాద్, ముత్యం,శేఖర్, గోపి,టివిఎస్ చౌదరి,సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ మేక లక్ష్మణ మూర్తి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజనరీ లీడర్ చంద్రబాబు...





ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 20 :**భావితరాలకు భవిష్యత్తును అందించే విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు అనపర్తి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రాజనీతిజ్ఞుడని, భావితరాలకు భవిష్యత్తును అందించే విజినరీ లీడర్ అని కొనియాడారు. గెలుపోటములు సమానంగా స్వీకరించే గొప్ప వ్యక్తిని అన్నారు. ఈ సందర్భంగా అనపర్తిలో గాంధీ బొమ్మ సెంటర్, పంచాయతీ కార్యాలయం వద్ద, దేవి చౌక్ సెంటర్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ర్యాలీ చేసి, బాణా సంచా కాల్పులతో, వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్లు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. గాలిలోకి బెలూన్లు వదిలి పుట్టినరోజు వేడుకలు సంబరంగా జరుపుకున్నారు.

అనపర్తి ఏరియా హాస్పిటల్ లో పెషె%శీ%ట్స్ కు పండ్లు, రొట్టెలు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు

ఈ కార్యక్రమం లో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# క్రీస్తు ఒక్కరే మరణమును జయించారు




ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20:** మీ అందరి ప్రార్థనలతో ప్రభుత్వాన్ని నడపగల శక్తి పునరుద్ధరణ ఏసుక్రీస్తు మనకు అందిస్తున్నాడని మా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పాస్టర్లకు ఈస్టర్ పండగ సందర్భంగా 5 నెలలు పెండింగ్ గౌరవ వేతనాన్ని ఉద్యోగ శాఖలో జమ చేశారని ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా దైవజనుడు మూర్తి రాజును ప్రార్థించమని కోరారు.ఆదివారం కాకినాడ ఏపీఎస్పీ రేస్ ఆఫ్ పీస్ వర్షిప్ లో సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తి రాజు ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ ఘనంగా జరిగింది.

వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ భూమి మీద జన్మించిన మానవులకు గాని,దైవాలకు గాని జననం,మరణం మాత్రమే ఉన్నాయని ఏసుక్రీస్తు మాత్రమే తిరిగి లేచారన్నారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఇంతమంది ఆకర్షితులైయ్యారన్నారు. మూర్తి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రైస్తవులకు అండగా నిలువాలని, సేవకులకు రక్షణగా నిలవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురాగ్యోలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం రెండు వేల మంది ప్రేమ విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, సేఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, ప్రముఖ న్యాయవాది డేవిడ్ శ్యామ్, అనిల్ జాన్సన్, రాయుడు నాగేశ్వర రావు,ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్,

అనిల్ జాన్సన్, సంఘ పెద్ద దూది పాల్ శ్రీనివాస్, జనసేన నాయకులు రాయవరపు శ్రీను,

వారా వీర వెంకటసత్యనారాయణ, సంఘస్తులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## అధికారం ప్రజలకు సేవ చేసేందుకే అని నమ్మిన నాయకుడు చంద్రబాబు

● పిల్లి సత్యనారాయణ దంపతులు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :**అధికారం ప్రజలకు సేవ చేసేందుకేనని నమ్మిన నేత ముఖ్యమంత్రి చంద్రబాబు అని, ఆయన ఋణం తీర్చుకునేందుకే దేశమంతట కార్యకర్తలు,అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా వలసపాకల గ్రామంలోని తమ స్వగృహం వద్ద కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి" దంపతులు నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం వాకలపూడి లోని రెడ్ క్రాస్ హోమ్ ఫర్ సీనియర్ సిటిజన్ భవనంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ అందించారు.తదుపరి తిమ్మాపురం లోని గ్రీన్ ఫీల్డ్ లోని అంధ విద్యార్థులు మధ్య కేకు కటింగ్ నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం అంధ విద్యార్థులకు పండ్లు, బ్రెడ్, జ్యూస్ అందించి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ...

చంద్రబాబు ఒక వ్యక్తి కాదు.. ఒక వ్యవస్థ అని.. ఆయన విజయాలకు పొంగిపోలేదని.. అపజయాలకు కుంగిపోలేదని.. సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో నడిపిస్తున్న నేత చంద్రబాబు అని, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని, కార్యకర్తలను,నాయకులను కంటికి రెప్పలా కాపాడుతున్న నేత చంద్రబాబు అని కొనియాడారు. చంద్రబాబు పెట్టిన విజన్ 2020 ఇవాళ వాస్తవరూపంలోకి వచ్చిందని.. చంద్రబాబు విజన్ 2047 కూడా అలానే వాస్తవరూపంలోకి వస్తుందన్నారు.రాష్ట్రాభివృద్ధి కోసం కార్యకర్తలు, నాయకులు, చంద్రబాబు అడుగుజాడల్లో నడవాలన్నారు. గతంలో



బుడమేరు వరద , కోనసీమ తుఫాన్, వైజాగ్ లో హుడ్ హుడ్ తుఫాన్ తదితర భయంకర విపత్తులు వచ్చినప్పుడు చంద్రబాబు చూపించిన తెగువ అద్వితీయమని కొనియాడారు.

దేశ ప్రధాని మోదీ సైతం కీర్తించిన మేధావి ముఖ్యమంత్రి చంద్రబాబు అని ,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. 'ప్రజలే చంద్రబాబు బలం... ప్రజల కోసమే ఆయన జీవితం.. నవనిర్మాణ దీక్ష దక్షుడు... అమరావతి రూపశిల్పి చంద్రబాబు' అని కొనియాడారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నానని అన్నారు. తామిచ్చిన పిలుపు మేరకు నియోజక వర్గంలో పలు గ్రామాల్లో టిడిపి శ్రేణులు చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఆధ్వర్యంలో రమణయ్య పేట అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం, ఆశ్రమ శ్రవణ వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్ ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ చంద్రబాబు...

ఎమ్మెల్యే నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 20 :**భావితరాలకు భవిష్యత్తును అందించే విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు అనపర్తి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు రాజనీతిజ్ఞుడని, భావితరాలకు భవిష్యత్తును అందించే విజినరీ లీడర్ అని కొనియాడారు. గెలుపోటములు సమానంగా స్వీకరించే గొప్ప వ్యక్తిని అన్నారు. ఈ సందర్భంగా అనపర్తిలో గాంధీ బొమ్మ సెంటర్, పంచాయతీ కార్యాలయం వద్ద, దేవి చౌక్ సెంటర్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా ర్యాలీ చేసి, బాణా సంచా కాల్పులతో, వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్లు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. గాలిలోకి బెలూన్లు వదిలి పుట్టినరోజు వేడుకలు సంబరంగా జరుపుకున్నారు.

అనపర్తి ఏరియా హాస్పిటల్ లో పెషె%శీ%ట్స్ కు పండ్లు, రొట్టెలు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు

ఈ కార్యక్రమం లో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు కి ఆయురారోగ్యాలు కలగజేయాలని పార్టీ శ్రేణులు పూజలు




**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రియల్20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినాన్ని కొత్తపేట స్థానిక పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ శ్రేణులు పలు దేవాలయాల్లో పూజలు జరిపించారు.నారా చంద్రబాబు నాయుడుఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ స్థానిక కనకదుర్గ అమ్మవారి గుడిలో ధరణాల రామకృష్ణ, గుబ్బల మూర్తి, గంద్రోతు వీర గోవిందరావు, బొక్క ప్రసాద్, గుబ్బల సుబ్రహ్మణ్యం, కముజు వరప్రసాద్ తదితరులు పూజలు జరిపించారు.

## ప్రగడవరం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:20:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం, ప్రగడవరం, గ్రామంలో అన్నఎన్టీఆర్ విగ్రహం వద్ద,నవ్యాంధ్ర సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి.చంద్రశేఖర్ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ కనుమత రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో, గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్ సారధి సీఎం చంద్రబాబు

- మల్లాడి రాజేంద్ర ప్రసాద్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రియల్ 20 :** నిరంతర ప్రజాసేవకుడు, స్వర్ణాంధ్ర సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబునాయుడని జనసేన నాయకులు,ఎంఆర్ఎంసి ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన స్వర్ణాంధ్రప్రదేశ్ సారధి చంద్రబాబునాయుడు అసెంబ్లీ ప్రసంగాలను పుస్తకరూపంలో ఆవిష్కరించారు. అమరావతి అసెంబ్లీ కమిటీహాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా హాజరైన మల్లాడి,పుస్తక రూపకర్త టీడీ జనార్ధన్ ను అభినందించారు. ఇటువంటి పుస్తకాల రూపొందించడంవల్ల భావితరాలకు జరిగిన విషయాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత విక్రమ్ పూల, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎంఎల్ఏ లు పల్లా శ్రీనివాసరావు,తెనాలి శ్రావణ్ కుమార్, పితాని సత్యనారాయణ, ఎం ఎల్ సీ పంచుమర్తి అనురాధ, పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్యతో ఉన్నత లక్ష్యాలు

- డాక్టర్ దళే మంజీర
- ఘనంగా 'శ్రీ అగస్త్య' గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :** విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసించినపుడే ఎటువంటి ఒత్తిడి లేకుండా అనుకున్న లక్ష్యాలకు చేరువవుతారని ఎంపిఎస్ హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దళే మంజీర పేర్కొన్నారు.స్థానిక శాంతినగర్లోని శ్రీ అగస్త్య పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ దళే మంజీర మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను చిన్నతనం నుండే మనసులో నింపుకోవడం ద్వారా, వాటి లక్ష్య సాధనకు నిరంతరం పరిశ్రమించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా విద్యార్థులు ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందన్నారు.శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ జిల్లాలో తమ విద్యాసంస్థల ద్వారా అత్యుత్తమ అధ్యాపక బృందంతో కాన్సెప్ట్ ఓరియంటేషన్ (సిఓ) విధానంలో బోధన చేస్తున్నామని తెలిపారు. ఈసిఓ విధానం వలన విద్యార్థులు ఐఐటి,నీట్ వంటి పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు వీలవుతుందన్నారు.దీనికి అవసరమైన ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని వివరించారు.అనంతరం జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో భాగంగా 5వ తరగతి పూర్తి చేసిన 28 మంది విద్యార్థులకు అతిథులు పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మజ, లక్ష్మి, శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ డి. శ్రీపల్లవి, జోనల్ ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు సుబ్రహ్మణ్యం, సాయి చరణ్, కె.శివశంకర్, పి. లోవప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికల్లో ఘర్షణలకు దిగితే చర్యలు తప్పవు




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 20 :** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఈనెల 23న జరిగే ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో ఎవరు ఘర్షణలకు దిగరాదని జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్ సూచించారు. ఆదివారం కాట్రావులపల్లి గ్రామంలో సమావేశం నిర్వహించి పోటీదారుల ముఖ్య అనుచర వర్గానికి కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించి డ్రోన్ కెమెరాతో గస్తీ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడిన జూద క్రీడలు పాడిన కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిఎస్పీ జీవన, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు టి.రఘునాధరావు, సతీష్, శివ నాగబాబు ఉన్నారు.

# వ్యవసాయ శాఖ ద్వారా కిసాన్ డ్రోన్లు

- కాకినాడ జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ కుమార్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :**వ్యవసాయ శాఖ ద్వారా కిసాన్ డ్రోన్ లు 80 శాతం రాయితీపై రైతు గ్రూపులకు ఇవ్వడం జరుగుతుందని కాకినాడ జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ కుమార్ తెలిపారు.ఈ పథకం గూర్చి గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించుటకు గాను, 42 గ్రూప్ ల కన్వీనర్లు, కొ-కనినర్లకు, డ్రోన్ పైలెట్లకు ఒక రోజు అవగాహనా సదస్సును జిల్లా వ్యవసాయాధికారి ఎన్. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కాకినాడలో నిర్వహించినారు. ఇందులో భాగంగా, రైతులు గ్రూపుల ఏర్పాటు, బ్యాంకు ఖాతా ఓపినింగ్ మరియు, రాయితీలపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లాకు 42 డ్రోన్లు లక్ష్యంగా ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అన్ని మండలాలలో 42 గ్రూపులను గుర్తించి, జిల్లా కలక్టర్ వారి ఆమోదం పొందడమైనది ఆయన తెలిపారు. ప్రతీ గ్రూపునకు ఒక డ్రోన్ పైలట్ ని కూడా గుర్తించి, వ్యవసాయ శాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. ఇప్పటికి జిల్లాలో 25 మందికి శిక్షణ పూర్తిచేసుకున్నారని ఆయన తెలిపారు. కూలీల కొరత తగ్గించి, తక్కువ సమయంలో ఎక్కువ పని చేయుటకు, మరియు, మందు యొక్క సామర్ధ్యాన్ని పెంచుటకు డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడతాదని తెలియజేసారు.అదేవిధంగా యువతకు జనోపాధి కూడా కల్పిస్తుందని ఎన్ విజయ్ కుమార్



పేర్కొన్నారు.గ్రూపు ఏర్పాటు పిదప రైతులు 50శాతం వాటాను చెల్లించిన తదుపరి 50 శాతం బ్యాంకు రుణం మంజూరు చేస్తుందని, డ్రోన్ సరఫరా అయిన పిమ్మట తగు పత్రాలు సమర్పించిన యడల, 80 శాతం ప్రభుత్వ రాయితి నేరుగా రైతు గ్రూపు ఖాతాలో జమ అవుతుందని ఆయన తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎల్డీఎం ప్రసాద్ ,యూబీఐ, ఎస్బీఐ, డీసీసీబీ బ్యాంకు ప్రతినిధులు, డ్రాగా డ్రోన్, విహంగా డ్రోన్స్, కంపెనీ ప్రతి నిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం, డ్రోన్ పని తీరు డెమో నిర్వహించారు.

# జనం మెచ్చిన నాయకుడు చంద్రబాబు





- శాసనసభ్యులు వనమాడి కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :**అలుపెరగని పోరాట యోధుడు, అభివృద్ధి ప్రదాత, సంపద సృష్టికర్త, సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చగల ఏకైక నాయకుడు, జనం మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ వజ్రోత్సవ జన్మదిన వేడుకలు కాకినాడ సిటీ నియోజకవర్గం నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రతి డివిజన్ నందు చంద్రబాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొండబాబు చేతులు మీదుగా కేక్ కట్ చేసి శాసనమండలి మాజీ సభ్యులు చిక్కాల రామచంద్రరావుకు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ కు అందజేశారు.అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ కొండమూడి సత్యనారాయణ ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి వద్ద నందమూరి తారక రామారావు బసవతారకం బస్సు సెంటర్ నందు పేదలకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బులుసు సాంబమూర్తి స్కూల్ నందు పలు రకాల పళ్ళు పంచి, దుమ్ములపేట తారకరామ నగర్ నందు వృద్ధులకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజన్ కలిగిన నాయకుడు నారా చంద్రబాబునాయుడని, ప్రతి క్షణం ప్రజాక్షేమం,ప్రతి ఆలోచన అభివృద్ధి మంత్రంతో దూసుకుపోతున్న విజనరీ లీడర్ చంద్రబాబని, 75 ఏళ్ళ వయసులో ఆయన ఉత్సాహం నేటి యువతకు, నేతలకు ఆదర్శప్రాయం, అనుసరణీయనీ, అలుపెరగని పోరాటం ఆయన నైజమని, క్రమశిక్షణ, కఠోర శ్రమ ఆయన తత్వమని అభివృద్ధికి అసలైన బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబు నాయుడని, సుధీర్ఘ రాజకీయ చరిత్ర, అసామాన్య పాలనానుభవం కలగలిసిన మహోన్నత వ్యక్తిత్వం చంద్రబాబు నాయుడు సొంతమని కొనియాడారు.శాసనమండలి మాజీ సభ్యులు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు,శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధే ధ్యేయంగా అలుపెరుగని కృషి చేసిన శ్రామికుడు రాజకీయ నాయకులకు నిరంతర స్ఫూర్తి ప్రధాత తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని, చంద్రబాబు అంటే వ్యక్తి కాదు ఒక శక్తి అని, రాజధాని అమరావతి, ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాలు విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోనే సాధ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, సుంకర తిరుమల కుమార్, పెంకే శ్రీనివాస్ బాబా, ఎంఏ తాజుద్దీన్, బోనేపల్లి శ్రీనివాస్, కొల్లాబత్తుల అప్పారావు, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మల సునీత రమేష్, ఓమ్మి బాలాజీ, బచ్చు శేఖర్, గదుల సాయిబాబా, రహీమ్, ఖాన్, మల్లాడి గంగాధరం, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, మూగు రాజు, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, ఎరిపిల్లి రాము, నులుకుర్తి మోహన్, వాసంశెట్టి చిట్టప్ప, బంగారు సత్యనారాయణ, చోడిపిల్లి సతీష్, పొంగా బుజ్జి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, రాణి, వీరంరెడ్డి వెంకటలక్ష్మి శ్రీనివాస్, బత్తుల భవాని, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో క్రోమటోగ్రఫీ పద్ధతులపై సెమినార్ వర్కుషాప్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 20 :**స్థానిక ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం ,యూకే కు చెందిన రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఆధునిక క్రోమటోగ్రఫీ పద్ధతులపై రీసెర్చ్ స్కాలర్,పీజీ విద్యార్థులకు రెండు రోజుల సెమినార్ వర్కుషాప్ నిర్వహించనున్నట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య కళాశాలలో ఏప్రిల్ 25,26 తేదీలలో క్రోమటోగ్రఫీ పద్ధతులపై రెండు రోజుల సెమినార్, వర్కుషాప్ నిర్వహించుటకు బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగ బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి వ్యవహారిస్తారని డాక్టర్ నాయుడు తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు,కన్వీనర్
డాక్టర్ బి. జగన్మోహన్ రెడ్డి, ఆదిత్య రసాయన శాస్త్ర విభాగాధిపతి కె. సురేష్ కుమార్ , అధ్యాపకులు కె.నాగు పాల్గొన్నారు.ఈ కార్యశాలకు రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ యూకే ఎల్ ఎస్ డి ఇండియా చైర్మన్ ప్రొఫెసర్ వి పీసపాటి, డైసెల్ టెక్నాలజీస్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఎం. వి నరేంద్ర కె తల్లూరి యు. ఎస్. ఎ కి చెందిన విష్ణు మారిశెట్టి, డాక్టర్ ఎస్ రామకృష్ణ వక్తలుగా వ్యవహారిస్తారని డాక్టర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరు అయ్యేవారు 24 ఏప్రిల్ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్న కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 20:**రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు గంగవరం మండలంలో ఘనంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పాము అర్జున్ ఆధ్వర్యంలో జరిగాయి.ఈ జన్మ దిన వేడుకల్లో కూటమి పార్టీల మండల అధ్యక్షులు కూటమి నాయకులు పాల్గొని చంద్రబాబు నాయుడు కి గంగవరం మండలం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేకులు కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కుంజం సిద్ధు, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ , బీజేపీ జిల్లా నాయకులు కుంజం వెంకటేశ్వర్లు,మాజీ కో ఆప్షన్ సభ్యులు కొమ్మన చిన్నారావు, మాజీ ఎంపిటిసి బుల్లియమ్మ, సత్యవేణి, రాంబాబు, వీరబాబు పల్లాల వెంకటరెడ్డి రాంబాబు , కృష్ణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగ్గంపేటలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు





**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జగ్గంపేట సెంటర్లో కేక్ కట్ చేసి సందడి చేశారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత చంద్రబాబు అని ఒక విజినరీతో ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఆయన ఎంతోమందికి ఆదర్శమని అన్నారు. మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 406 మంది రక్తదానం చేసి చంద్రబాబుపై అభిమానాన్ని చాటుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు రక్తదాతలు పాల్గొన్నారు .

# అన్నదేవరపేట టీడీపీ కార్యాలయంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 20:**ఆంధ్రరాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అన్నదేవరపేట టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చెయ్యటం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు సీఎం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు నోరు తీపి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు కూచిపూడి హనుమంతరావు, కూచిపూడి లక్ష్మణరావు, ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి, కూచిపూడి గణేష్, తొండేపు భరత్, కూచిపూడి నరేంద్ర, కూచిపూడి జగన్, కూచిపూడి శివ, కూచిపూడి సూర్యతేజ, తొండేపు వినోద్, రేగడమిల్లి పండు, జిట్టిమోలు దుర్గారావు, పెనుగొండ బంగారు బాబు, తాత శ్రీను, పేరూరి రమణ, పోలోతు రాజు, విరమళ్ళ బంగారు బాబు , ఐనాల గోపి, కొండె వెంకట్రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చారిత్రాత్మక నిర్ణయం:మంత్రి నిమ్మల





- ఘనంగా సంబరాలు నిర్వహించిన డీఎస్సీ ఉచిత శిక్షణ అభ్యర్థులు
- మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల కటౌట్ కు పాలాభిషేకం

**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్ ఏప్రిల్ 20 :**ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు కానుకగా డీఎస్సీ నోటిఫికేషన్ ను మంత్రి లోకేష్ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో 78 రోజులుగా మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో శిక్షణ కేంద్రంలో అభ్యర్థులు సంబరాలు జరుపుకున్నారు.కేక్ కట్ చేసి ఈ వేడుకల్లో పాల్గొన్న మంత్రి రామానాయుడు కు తినిపించారు. అభ్యర్థులు ఒకరికొకరు తినిపించుకున్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ల కటౌట్ కు పాలాభిషేకం జరిపారు. ప్లే కార్డులు ప్రదర్శించి థాంక్యూ సీఎం థాంక్యూ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు నెలలకు పైగా డీఎస్సీ ఉచిత తరగతులు నిర్వహిస్తున్న మంత్రి రామానాయుడు కు అభ్యర్థులందరూ మూకుమ్మడిగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డీఎస్సీ అంటే చంద్రబాబు.. చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత చేసిన మొదటి తొలి 5 సంతకాల్లో డీఎస్సీ ఒకటి అన్నారు. ఈ విద్యా సంవత్సరం కు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో లక్ష ఎనభై వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వన్ క్లాస్, వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేలా మంత్రి లోకేష్ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామానాయుడు చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వాన్ని మరోసారి నిరూపించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీలో మొదటి స్థానం సాధించి ఉపాధ్యాయ వృత్తిని సాధించిన మహాలక్ష్మి, నగేష్ లు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ వెలకట్టలేనిదని, ఎంత వెచ్చించిన ఇటువంటి కోచింగ్ ఎక్కడ ఉండదన్నారు . కృషి పట్టుదలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అభ్యర్థులు మాట్లాడుతూ పాలకొల్లులో మంత్రి రామానాయుడు డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను దాదాపు రెండు నెలలకు పైగా నిర్వహిస్తున్నారని, సుమారు వెయ్యి మందికి అవసరమైన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందించారని తెలిపారు. శిక్షణ సమయంలో భోజనాలు, అల్పాహారం, బాదంపాలు వంటివి అందిస్తూ అన్ని సౌకర్యాలతో ఉత్తమ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఇప్పించడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తమకు ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చినా రాకపోయినా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రామానాయుడు పేరు చరిత్రలో ఒక పేజీలో నిలిచిపోతుందంటూ గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు, కోచింగ్ సెంటర్ ప్రిన్సిపల్ డి నాగలింగేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, జి వీరాస్వామి, పీతల శ్రీనివాస్, ముగ్గుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర రెడ్ ఆపిల్స్ తో స్వామివారి కి ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 20:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శివ కేశవ ఆలయాల మధ్య వేంచేసి యున్న శ్రీ కాశీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయంలో అది వారం స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని సహస్ర రెడ్ ఆపిల్స్ తో( ఎరుపు గులాబ్జామ్ కాయలతో) బొజ్జ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారికి పూజ చేసిన గులాబ్జామ్ లను ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి ప్రసాదం గా అందించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి**






**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 20:**మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం స్థానిక వై జంక్షన్లో గంగవరం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో చేపట్టిన వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారనన్నారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు ఎక్కించవద్దని అలాగే సరుకు రవాణా చేసే వాహనాల లో ప్రయాణికులు ఎక్కించొద్దని సూచించారు. గంజాయి, మద్యం వంటివి రవాణా చేసిన విక్రయాలు చేసిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పనితనం,ఆలోచనా విధానంలో నవ యువకుడు చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు





నారా చంద్రబాబు నాయుడు కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండారు

క్యాంపు కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు.

**రావులపాలెం పెన్ పవర్ ఏప్రియల్ 20:**భవిష్యత్తు తరాల అవసరాలను,భవిష్యత్తు తరాలకు కావాల్సిన అభివృద్ధిని ముందుగానే అందించే దార్శనికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టిన రోజు సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదివారం రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన చంద్రబాబు జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి పాల్గొని కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం చంద్రబాబు నాయకత్వాన్ని కొనియాడిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు.సంక్షేమంలో గానీ అభివృద్ధి గానీ,యువతకు ఉపాధి,ఉద్యోగ కల్పనలో గానీ చంద్రబాబుకు ఎలాంటి పోటీ లేదన్నారు.ఉమ్మడి రాష్ట్రాన్ని కానీ,విభజిత ఆంధ్రప్రదేశ్ ను కానీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబు నాయుడు మాత్రమే అని తెలిపారు.ఆయన వయసు 75 సంవత్సరాలు గాని చంద్రబాబు ఆలోచనా విధానంలో,పనితనంలో నవ యువకుడు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు.నియోజకవరగంలోని




కొత్తపేట,రావులపాలెం,ఆలమూరు,ఆత్రేయపురం మండలాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.చంద్రబాబునాయుడు పుట్టిన రోజుని పురస్కరించుకుని రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.రక్తదానం చేసిన వారిని అభినందించారు.అలాగే నియోజకవర్గంలోని ప్రముఖ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన దుస్తులు,భోజనం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విదేశీ పెట్టుబడిదారులతో సమావేశమైన చింతలపూడి యమ్ యల్ ఏ సొంగా రోషన్ కుమార్



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:29:**యూకే లోని లీడ్స్ పట్టణంలో విదేశీ పెట్టుబడిదారులతో సమావేశమైన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్‌లి

పెట్టుబడుల ఆకర్షించడమే లక్ష్యంగా యు కె లో పర్యటిస్తున్న చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

నేటి మధ్యాహ్నం లీడ్స్ పట్టణంలో నిర్వహించిన ఇంట్రెప్రెనేర్ వర్క్ షాప్ లో ప్రసంగించిన రోషన్ కుమార్

రాష్ట్రంలో పెట్టుబడులు, నైపుణ్య అభివృద్ధి ,నెట్వర్కింగ్ రంగం, నూతన ఆవిష్కరణలు, ఆర్థిక ప్రగతి తదితర అంశాలపై ఇన్వెస్టర్లతో సుదీర్ఘంగా చర్చిన రోషన్ కుమార్‌లి

ఈ సదస్సులో వెనుకబడిన , మెట్ట ప్రాంతమైన చింతలపూడి



నియోజకవర్గంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించాలని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసిన శాసనసభ్యులు రోషన్ కుమార్

ఈ సందర్భంగా పురస్కరించుకొని రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు ప్రభుత్వం చొరవను పలువురు సభ్యులకు వివరించారు,శాసన సభ్యులు రోషన్ కుమార్ గారి విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ఇన్వెస్టర్లులి

## బదిలీ స్వామి అన్నదాన పథకానికి విరాళం

**స్వామివారి అన్నదానం స్వీకరించిన భక్తులు అమృతం వంటి మహా ప్రసాదాని స్వీకరించాము**







**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం ఏకశిలా విగ్రహం గర్భాలయం ప్రవేశ కలిగిన అతి పురాతమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం. ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశ నలదిక్కుల నుండి కూడా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఆలయ ఈవో బి. వెంకటరమణమూర్తి.తెలుగు ఉగాది పండుగ నుండి ఆలయ సన్నిధిలో నిత్య అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారి అన్నదానం స్వీకరించిన భక్తులు ఆ జగన్మోహిని కేశవ స్వామి, స్వయంగా వండి వడ్డించినట్లు ఉందని అమృతం అంటే ఇలాగే ఉంటాదా అనే విధంగా అన్న ప్రసాదం రుచులు ఉన్నాయని భక్తులు తెలిపారు. రోజుకు 500 పైగా భక్తులు స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని ఆలయ అధికారులు తెలిపారు. హైదరాబాద్ మహానగరానికి చెందిన పాగోలు లీల ఫణి కుమార్ , పదివేల రూపాయలు, విశాఖపట్నం నికి చెందిన ఇందుకూరి రామకృష్ణ రాజు, 5,116 రూ,సరిపల్లి సూర్య వర్మ, 5116 రూ,జగన్మోహిని కేశవ స్వామి, గోపాలస్వామి అన్నదాన పథకానికి విరాళం గా అందించారు. వీరిని ఆలయ పండితులు వాడపల్లి శేషాచారులు, ఖండవల్లి సీతారామచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులను ఆలయ వేద పండితుల అవధాని వేద ఆశీర్వచనం అందించారు. వీరిని ఆలయ అధికారి ఏ శ్రీనివాస్ , స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రంతో సత్కరించారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం : పితాని వెంకట్

- దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుది కీలకపాత్ర
- అట్టహాసంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పెనుమంట్ర (పోడూరు), పెన్ పవర్ ఏప్రిల్- 20:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముందుచూపు, కార్యదీక్ష కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. ఆదివారం ఉదయం పోడూరు మండలం కవిటం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నవ్యాంధ్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేకును కట్ చేసి తెలుగుదేశం కూటమి నాయకులకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా పితాని వెంకట్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయ సాధన కోసం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీని జాతీయ పార్టీగా ఏర్పాటు చేసి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అమరావతి రాజధానిని సింగపూర్ కు దీటుగా నిర్మాణం చేపట్టనున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమం పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ బొక్కా సూర్యనారాయణ ,బీజేపీ మండల ప్రెసిడెంట్ రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ బాబు, టిడిపి జిల్లా నాయకులు గణపతినీడి రాంబాబు, రుద్రరాజు రవిరాజు, మేడపాటి గంగాధర్ రెడ్డి,టిడిపి కవిటం గ్రామ అధ్యక్షుడు గుబ్బల అప్పన్నస్వామి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఊడిగ శ్రీనివాస్, మాజీ సర్పంచి కర్రీ వెంకటరెడ్డి, బొక్క శ్రీనివాస్, దొంగ గవరయ్య, రామ మోహన్ రావు, బొంతు కాశీ విశ్వనాథం, కూటమి, నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ ప్రైమరీ పాఠశాల పేరుతో ప్రాథమిక పాఠశాల రద్దు చేయొద్దు

**యుటిఎఫ్ అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్**




**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 20 :**రాష్ట్ర ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు చేయడాని యుటిఎఫ్ అల్లూరి జిల్లా కమిటీ స్వాగతిస్తుందని అదే సందర్భంలో ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులను సమీప పాఠశాలల్లో విలీనం చేస్తూ ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చడానికి వ్యతిరేకిస్తున్నామని భవిష్యత్తులో ఈ ఏకోపాధ్యాయ పాఠశాలన్ని విద్యార్థులు లేక మూతపడే అవకాశం ఉందని తద్వారా ఊరుబడి అనేది లేకుండా పోతుందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ అన్నారు.

ఆదివారం రంప చోడవరం లోని యుటిఎఫ్ హోమ్ లో రంపచోడవరం నందు 11 మండలాల యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులకు ప్రాంతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల విధానాల ఫలితంగా ప్రభుత్వ బడికి ముప్పు ఏర్పడిందని, ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల సంఖ్య తగ్గుతుందన్నారు.. ప్రభుత్వ విద్యారంగం భవిష్యత్తులో కనుమరుగయ్యే ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ విద్యారంగం ఉంటేనే పేద బడుగు బలహీన వర్గాలకు చదువు అందుతుందన్నారు.

కాబట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే విధంగా ప్రతి ఉపాధ్యాయుల కృషి చేయాలని ఆ కృషిలో భాగంగా ప్రతి ఒక్క తల్లిదండ్రులను కలిసి ఒప్పించాలని బడి ఈడు పిల్లలందరినీ మన ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శిలు కే ఆదిరెడ్డి ,కే సూర్య బాబు, జి తేజరావు, ఎం రమేష్ బాబు ,ఎఫ్ డబ్ల్యూ ఎస్ జిల్లా అసోసియేట్ మహేష్, 11 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అడ్డతీగల లో ఉప పరికరాలు ఉప పరికరాలు గుర్తింపు శిబిరం..



**అడ్డతీగల, పెన్ పవర్ ,ఏప్రిల్ 20:** ఎ.ఎల్.ఐ.ఎం.సి.ఓ సంస్థ ద్వారాఉపకరణాల గుర్తింపు శిబిరం ఈ నెల అనగా ఏప్రిల్ 23 వ తేదీ ఉదయం 9 గంటలకు మండల పరిషత్ కార్యాలయం అడ్డతీగల నందు జరుగుతుంది. ఈ శిబిరంలో ఉప పరికరాలు గుర్తింపు తో పాటు దివ్యాంగులకు వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించుటకు గాను కొన్ని సంస్థలు ద్వారా ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ శిబిరానికి అడ్డతీగల,వై.రామవరం దిగువ మరియు రాజవొమ్మంగి మండలాలకు చెందిన దివ్యాంగ అభ్యర్థులు వారి యొక్క సదరం సర్టిఫికేట్, ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు లేదా ఆదాయం ధృవ పత్రం తో హాజరై, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అడ్డతీగల ఎంపీడీవో కే.ఆర్ విజయ తెలిపారు.

## ఆదివాసి నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు







**చింతూరు, పెన్ పవర్, ఏప్రిల్ 20:**
ఆదివాసీ నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, కోశాధికారి మండల కార్యదర్శి ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ప్రధాన అధ్యక్షులుగా కాక సీతారామ్మ, ఉపాధ్యాక్షులు గా ముచ్చిక నాగార్జున, ప్రధాన కార్యదర్శి, మీడియం రమణమ్మ, కోశాధికారి. పూనెం శ్రీను, మండల కార్యదర్శి తుర్రం అశోక్, ప్రసారకార్యదర్శి బట్ట ప్రసాద్, లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు. శీలం తమయ్య, భూక్యా బాబురావు, కుంజా అనిల్, జల్లి నరేష్, తుర్రం చంటి, కొవ్వసి వీరేంద్ర, తుర్రం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు



**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 20:** మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరం అని గొల్లపాలెం ఎస్సై ఎం.మోహన్ కుమార్ అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఆదివారం మండల పరిధిలోని యానం –ద్వారపూడి రహదారిలో కోలంక గ్రామం వద్ద ఎస్సై మోహన్ కుమార్,స్టేషన్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.పలు వాహనాల ఆపి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రయాణికులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారికే కాక రహదారిపై ఇతరులకు కూడా ప్రమాదం చోటు చేసుకుంటుందన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం తాగి వాహనాలు నడపడం వలనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలుజరుగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం సేవించిన వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టు కి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. రహదారి భద్రత లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరికి బ్రీత్ అనలైజర్ చేయడం జరుగుతుందన్నారు. రక్తంలో ఆల్కహాల్ ఉన్నట్లు తేలితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు అవుతుందన్నారు.కావున వాహనదారులు రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే ప్రయాణికులు రోడ్డుపై వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు పలు సూచనలు చేశారు.

## సమర్థ పాలనకు చిరునామా నారా చంద్రబాబు నాయుడు




ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**టి నర్సాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టీ నర్సాపురం మెయిన్ సెంటర్ లో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పుట్టినరోజు సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు రామకృష్ణ గౌడ కేక్ కట్ చేసి అందరికీ పంచి పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే విజినరీ ముఖ్యమంత్రి ఒకే ఒక్క నారా చంద్రబాబు నాయుడు అని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఒక చిన్న రాజకీయ నేత చంద్రబాబు నాయుడు ముక్కోని దీక్షతో తాను చేపట్టిన ఎటువంటి కార్యక్రమంలో నైనా విజయాన్ని సొంతం చేసుకోవడం ఆయనకు అలవాటు మారిందని పేర్కొన్నారు. ఆయన ఆశయం గొప్పది దాని ముందు ఆయన వయస్సు తలవంచుతుంది అని ఆయనను చూస్తే తెలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సమర్థ పాలకుడు గా పేరు తెచ్చుకున్న నారా చంద్రబాబు నాయుడని, 1950 ఏప్రిల్ 20న జన్మించారని తెలిపారు. 1996 సెప్టెంబరు ఒకటన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి చేపట్టి 2004 వరకు 9ఏళ్ల పాటు కొనసాగి చరిత్ర సృష్టించారు. జన్మభూమి నీరు నీరు దీపం పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమంలో ప్రజలకు దగ్గర అయ్యారని కొనియాడారు. స్వర్ణాంధ్ర ఏర్పటు చేయటానికి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని తెలిపారు. మన ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని అటువంటి వ్యక్తి ప్రజల కోసం నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు జయవరపు శ్రీరామమూర్తి సీలం వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ ఒక్క భారతదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా పేరు ప్రఖ్యాత సంపాదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఈరోజు పోలవరం ప్రాజెక్టు అమరావతి నిర్మాణం వంటి కార్యక్రమాలు ఒక చంద్రబాబునాయుడు వల్లే అవుతాయని తెలిపారు. 2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి స్వీకరించి 2019 వరకు కొనసాగారు 2019 2024 వరకు ప్రతిపక్ష నేతగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసి 74 సంవత్సరాలు వయసులో మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసి ఆంధ్రప్రదేశ్ కి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన రికార్డు తన ఖాతాలో వేసుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బొంతు సత్యనారాయణ కొండపల్లి రవి పిన్నమనేని మధు జోనుబోయిన సోంబాబు కాల్నీడి రాంబాబు కొల్లి మురళి కాసినబోయినా వెంకటరావు అద్దంకి జగ్గారావు వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడువారాల వెంకన్న దర్శించుకున్న సినీనటి శ్రీదేవి




**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 20:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువైయున్న స్వయంభూ క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఆలయ సన్నిధిలో మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం సుప్రభాత సేవ, స్వామివారికి మొదటి హారతితో భక్తులకు దర్శనం కల్పించారు. ఏడు వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో ఏడు వారాల మొక్కు చెల్లించుకున్న కోర్ట్ సినిమా నటి శ్రీదేవి , కుటుంబ సమేతంగా ఏడు వారాల పూర్తి చేసుకుని అష్టోత్తర నామార్చన పూజ కార్యక్రమం పాల్గొంది.

## మరిడమ్మ దేవస్థానంలో అన్నదానం



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20 :** భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. భక్తుల సౌకర్యార్థం వారం వారం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె. విజయలక్ష్మి తెలిపారు. అలాగే భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ రమణ, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ం

# ఘనంగా ఈస్టర్ వేడుకలు




**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20 :** ఏసుక్రీస్తు పునరుత్తానం పొందిన ఈస్టర్ పండుగ వేడుకలను పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో క్రైస్తవులు ఆదివారం ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచానికి శాంతి, ప్రేమను బోధించిన ఏసుక్రీస్తును అన్యాయంగా శిలువ వేయడాన్ని గుడ్ ఫ్రైడేగా శుక్రవారం బాధాతప్త హృదయాలతో జరుపుకున్న క్రైస్తవులు ఆయన సమాధిలో నుంచి మూడు రోజుల తరువాత పునరుత్తానం పొందిన ఈస్టర్‌ను ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈస్టర్ సండే సందర్భంగా పట్టణంలోని క్రైస్తవులు వేకువజామున తమ పూర్వీకుల సమాధుల వద్దకు చేరుకుని వారి ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం తమ సమీప ప్రాంతాల్లోని చర్చిలు, ప్రార్థనా మందిరాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దాపురం – జగ్గంపేట రహదారిలో గల తండ్రి కుమార పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ లో పాస్టర్ ఆర్. పరంజ్యోతి ప్రసంగిస్తూ మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు యుగయుగాలకు ఏసుక్రీస్తు సజీవుడై ఉంటాడన్నారు. క్రీస్తు సమాధిలోంచి లేచి వచ్చిన శుభవేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామన్నారు. క్రీస్తు మనకోసం మరణించి తిరిగి లేచారని, ఆయన శాంతి, ప్రేమ, క్షమాపణ, కరుణ గుణాలను అనుసరిస్తూ వాటిని పాటిస్తూ సమాజంలో నడుచుకోవాలని అన్నారు. ఈ వేడుకల్లో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, చర్చి ఫౌండర్ రౌతు సూరిబాబు, డానియల్ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20 :** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మండల పరిధిలోని వడ్లమూరు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)తో కలిసి ఆదివారం ప్రారంభించారు. గోకులం షెడ్లు, ఆర్వో వాటర్ ప్లాంట్, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పారిశుధ్య నిర్వహణకు ట్రాక్టర్, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్లాస్ రూమ్స్, జల జీవన్ మిషన్ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకు, మంచినీటి బోరు, ఇంటింటికి కుళాయి మొదలైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ప్రజల అవసరాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు (కోటి), గ్రామ సర్పంచ్ దేవళ్ళ దుర్గా వరలక్ష్మి, దేవళ్ళ సతీష్, పాలచర్ల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో మంత్రి సుభాష్ చే పవర్ టిల్లర్లు పంపిణీ

**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 20:** మండలంలో పలువురు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా సోమవారం ఉదయం 11గంటలకు పవర్ టిల్లర్స్ (చిన్న ట్రాక్టర్లు) రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పంపిణీ చేయను న్నట్లు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ మీడియాకు తెలిపారు.అలాగే ఇతర పరికరాలు అందజేయడం జరుగుతుందన్నారు.కావున లబ్దిదారులు కాజులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి హాజరు కావాలని ఏవో సూచించారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20 :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఆలయాలు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం స్థానిక గుర్రాల సెంటర్ వద్ద ఎమ్మెల్యే చినరాజప్ప కార్యకర్తల సమక్షంలో కేక్ కోసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, కొరిపూరి రాజు, తూతిక రాజు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రత్యేక నియామక చట్టం ద్వారా ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలి

- యుటిఎఫ్ అల్లూరి జిల్లా కమిటీ డిమాండ్

**గంగవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 20 :**ముఖ్యమంత్రి పాడేరులో ఇచ్చిన హామీ మేరకు ఏజెన్సీ ప్రత్యేక నియామక చట్టం రూపొందించి మాత్రమే షెడ్యూల్ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్సీ నిర్వహించి గిరిజన నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన మెగా డీఎస్సీ ద్వారా షెడ్యూల్ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన నిరుద్యోగులకు ఎటువంటి ఉపయోగం లేదని ఈ డీఎస్సీ ద్వారా వేలాది మంది గిరిజన నిరుద్యోగులు నిరుద్యోగులుగానే మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి డీఎస్సీ సిద్ధం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు పండా కృష్ణయ్య,కె ఆదిరెడ్డి, కె.సూరిబాబు,జి తేజ రావు,,మిరియాల రమేష్ దూడ మహేష్ పాల్గొన్నారు.

## అడ్డతీగలలోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు..



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్ 20:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా. చంద్రబాబునాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షులు జర్త. వెంకటరమణారెడ్డి, అధ్యక్షతన న కూటమి నాయకులు సమక్షంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేశారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉండడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు తోనే సాధ్యమని, ఆయన నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడంచాలా గర్వకారణం అని, ఒక విజనరీ నాయకుడి విధానాలు మన ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో అవసరమని, ఇలాంటి పుట్టినరోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి శ్రీరామ్, ఈ.స్వప్నకుమారి, జనసేన జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు, తాటికొండ. రాజేంద్ర, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వంకా. సతీష్,ఎడ్ల శ్రీను,అడారి నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డె. రాంబాబు, తెలుగు యువత అధ్యక్షులు చదువు. రామకృష్ణ, అడ్డతీగల గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు రంపచోడవరం మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చెక్క.వీరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ పుడిగా.ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు జుజ్జవరపు. శ్రీనివాస్ చౌదరి, కేసకుర్తి.ఆనంద్ రావు, సత్తి. సత్తిరెడ్డి, చిట్టోజి.బాబనమ్మ, యూనిట్ ఇంచార్జ్ కామన. కృష్ణమూర్తి, బటాని.వరలక్ష్మి, ముర్ల. సత్యవతి, బచ్చులా.రాధాకృష్ణమూర్తి, చదల.చితుకుల రెడ్డి, నెరం. వెంకటరమణ, అన్నం.అబ్బాయి రెడ్డి, బ్రహ్మం అప్పారావు, నిడిగట్టు.రమేష్, చలిమర్తి.వీరపురెడ్డి, ఎలుబండి. మంగరాజు, చింతాజి. శ్రీనుబాబు, వేగి.నానాజీ, బొగ్గు.బాబురావు, వేగి. కృష్ణ, కింతాడు.నాని బాబు, ముర్రం. కాశిబాబు, సారాపు .రాజబాబు, బేలం.సత్తిబాబు, దొమ్మేటి. అప్పారావు, నక్క.ప్రేమ్ కుమార్, బిత్తర.అనిల్, కొల్లబత్తుల. సురేష్, మరియు నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నామా కొండబాబు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 20:**తాడిపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు టీడీపీ నాయకులు నామా వెంకట సుబ్బారావు(కొండబాబు) ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య ఘనంగా జరపబడింది. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 20.**ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్ రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం ఘంటా వారి గూడెంలో నిర్వహించారు. నియోజకవర్గస్థాయిలో జరిగినఈ పుట్టినరోజు వేడుకలకు మాజీ మంత్రి కేఎస్ జవహర్, ఏలూరు జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు గన్నిన వీరాంజనేయులు, గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. భారీ స్థాయిలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గ నలుమూలల నుండి కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు బాణాసంచా కాల్పుల మధ్య నాయకుల ఉపన్యాసాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, అనుభవజ్ఞుడు కావడంతో పాలనపై సుదీర్ఘ అనుభవం ఉందని ఆయనసేవలను కొనియాడారు. కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, త్రాగునీటి ట్యాంక్ ప్రారంభం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



నల్లజర్ల గోపాలపురం మండలాల టిడిపి అధ్యక్షులు టి సత్యనారాయణ, రొంగల సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు యద్దనపూడి బ్రహ్మారాజు టిడిపి, జనసేన, బిజెపి లకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరు యువకులు గల్లంతు సీలేరు నది లో





**చింతూరు, పెన్ పవర్ ఏప్రిల్ 20:**ఆరుగురు యువకులు విహారయాత్రకు వెళ్లి సీలేరు నదిలో స్నానం చేస్తుండగా చింతూరుకు చెందిన నాగుల దిలీప్ కుమార్ (25) సుగ్రీవ శీను (25) అనే ఇద్దరు యువకులు సీలేరు నదిలో గల్లంతయ్యారు. మిగిలిన వారు చింతూరు కు చెందిన మనోజ్ కుమార్, రవి, వడ్డాది సిద్ధార్థ, విఆర్ పురానికి చెందిన తెల్లం వెంకన్న బాబు. వీరు క్షేమంగానే ఉన్నారు. గల్లంతయిన యువకులు కోసం ఐటిడిఎ పిఓ అపూర్వ భరత్, ఏఎస్ పి పంకజ్ కుమార్ మీనా, ఎస్ఐ రమేష్, రాత్రి సంఘటన స్థలాన్ని పర్యవేక్షించి గల్లంతయిన యువకులు ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు.

# పార్డ్ ఇండియా, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, ఏప్రిల్ 20.** నియోజకవర్గంలోని నల్లజర్ల మండలం దూబ చర్ల గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ హేల్స్ ఆసుపత్రి మల్టీ సూపర్ స్పెషాలిటీ కేర్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటుచేసి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో వైద్యులు కిరణ్ వీఆర్వో సతీష్ బృందం 120 మందికి పరీక్షలు నిర్వహించారు. 15 మందిని విజయవాడలోని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వైద్యులు, రోగులు పాల్గొన్నారు.



# ఘనం గా టిడిపి అధినేత సి. బి . యన్ పుట్టిన రోజు వేడుకలు



**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 20** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు ఆళ్ల శ్రీనివాసరావు ఆదేశాలతో 85వ వార్డులో వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో అగనంపూడి పెదమడక సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. తధానంతరం వార్డు అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆర్థిక సాయంతో అగనంపూడి ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్లో రోగులకు, స్టాఫ్ కు పళ్ళు ప్రోటీన్ స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ ఉమ్మడి మరియు ప్రత్యేక ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా కొనసాగుతూ గ్లోబల్ లీడర్ గా మరియు విజనరీ లీడర్ గా పేరు సంపాదించుకున్నారని, అననిత్యం అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 75 సంవత్సరాలు వచ్చినా వయసుతో పని లేకుండా రోజుకి 18 గంటలు ప్రజల కోసం కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు గారు, ఇల్లపు ప్రసాదు, గంతకూర అప్పారావు , బలిరెడ్డి సత్యనారాయణ, గుర్రం నూకరాజు, విందుల రాజు, డొక్కా రమేష్, కోసూరి తాతారావు, మోటూరి వెంకటరమణ,గజ్జల నూకరాజు, గొల్లవిల్లి నూకరాజు, మొల్లి కోటి, మేడిశెట్టి వెంకటేష్, కొర్రాయి జగదీష్, అండిబోయిన మంగరాజు, కసిపల్లి శ్రీను, చందు రమేష్, లోవరాజు,ఎలమంచిలి రమణ, కురందాసు దుర్గారావు, వంకర రాము, చట్టి అంజి, గంతకోరు సత్యవతి, పట్నాయక్ ,విందుల నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలు

### మహిళలకు చీరల పంపిణీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ ఏప్రిల్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం బొడ్డమాను పాకలు, పి కొత్తూరు గ్రామాల చర్చిలలో గూడెం కొత్త వీధి మండల టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ రైతు, జీకే వీధి మండల తెలుగు రైతు అధ్యక్షులు వండలం బాలయ్య ఆర్థిక సహాయంతో సుమారు 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మండల తెలుగు రైతు అధ్యక్షులు మండలం బాలయ్య, మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు, స్థానిక పాస్టర్ వంతల రమేష్, ఉమ్మడి జిల్లా మాజీ టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, యువకులు గేమ్మెలి శివ,చిన్న, అప్పారావు,సుందర్రావు,



ఆనంద్,మల్లేష్, బూత్ కన్వీనర్ మణుగూరు చిన్నబ్బాయి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు



- చింతపల్లి మండలం ఏ అన్నవరం పోలీస్ స్టేషన్ తనిఖీ
- అల్లూరు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 20 :-**చింతపల్లి మండలం ఏ అన్నవరం పోలీస్ స్టేషన్ అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా తో కలిసి శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవనాలను పరిశీలించారు పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ ఉండడంతో గంజాయి రవాణా అవకాశం ఉందని దాని నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు ముఖ్యంగా యువత ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి అవకాశాలను గిరిజన రైతులు యువత సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు ఎస్ఐ వీరబాబు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 20:** జీవీఎంసీ 69 వార్డు తుంగలం గ్రామంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు అనంతరం తుంగలం గ్రామంలో సుమారు 75 మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో 69 వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి జన్మదినం సందర్భంగా హాస్పటల్ లో పళ్ళు పంపిణి



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 20:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా చోడవరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు కేక్ కటింగ్ చేసి హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న వారికి పళ్ళు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొనడం జరిగింది. అలానే రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్ , అనకాపల్లి జిల్లా %జు% సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు , చోడవరం ఎంపీటీసీ కొట్టాపు చిన్నా , ఎక్స్ ఎంపీపీ గునూరు పెద్ద బాబు ,గునూరు పెద్ద అచ్చిబాబు ,చోడవరం టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు , చోడవరం శివాలయం చైర్మన్ గునూరు సురేష్ , చోడవరం వినాయక టెంపుల్ చైర్మన్ పశుమూర్తి సాంబ ,పప్పు శ్రీను, చోడవరం టౌన్ యువ నాయకుడు సకూరు కోటేశ్వరరావు ,ఎంపీటీసీ నాయుడు ,కోటవీధి వార్డ్ మెంబెర్ పట్నాల సంతోష్, శేషు ,చోడవరం గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య, సత్తిబాబు ,చోడవరం 32 పంచాయతీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రేమ సమాజం లో అదనపు భవనం, త్రాగునీటి కేంద్రం, నూతన గ్రంధాలయం ఆవిష్కరణ ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 20:**చరిత్రను తిరగరాసే పేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా చోడవరం లో ప్రేమసమాజం లో అదనపు భవనాలు, సోలార్ ఎలక్ట్రిసిటీ ప్లాంట్, సురక్షిత త్రాగునీటి కేంద్రం, గ్రంధాలయం నూతన ఆవిష్కరణ కార్యక్రమంలో లిచోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొనడం జరిగింది. అలానే రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్, అనకాపల్లి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు , చోడవరం ఎంపీటీసీ కొట్టాపు చిన్నా , ఎక్స్ ఎంపీపీ గునూరు పెద్ద బాబు ,గునూరు పెద్ద అచ్చిబాబు ,చోడవరం టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు , చోడవరం శివాలయం చైర్మన్ గునూరు సురేష్ , చోడవరం వినాయక టెంపుల్ చైర్మన్ పశుమూర్తి సాంబ ,పప్పు శ్రీను, చోడవరం టౌన్ యువ నాయకుడు సకూరు కోటేశ్వరరావు ,ఎంపీటీసీ నాయుడు ,కోటవీధి వార్డ్ మెంబెర్ పట్నాల సంతోష్ శేషు ,చోడవరం గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య,సత్తిబాబు అలానే ప్రేమ సమాజం కమిటీ మెంబెర్స్ %ం% పెద్దలు చోడవరం 32 పంచాయతీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యడం జరిగింది.

## కాఫీ కార్మికుల సమస్యలపై 5 నెలల అయినా పట్టించుకోని యాజమాన్యం



- ఏ పి ఎఫ్ డి సి డివిజనల్ అధికారి వారికి 11 అంశాలపై
- బోనంగి చిన్నయ్య పడాల్

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 20:-** చింతపల్లిలో కాఫీ యాజమాన్యం (ఏ పి ఎఫ్ డిసి) సమస్యలపై వినతిపత్రం హామీ ఇచ్చి ఐదు నెలలు అయినా అమలు చేయకపోవడంతో డివిజనల్ స్థాయి అధికారికి11 అంశాలతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కాఫీ సంస్థ రక్షణ కోసమే కాఫీ కార్మికులు క్షేత్రస్థాయి సిబ్బంది పోరాటమన్న విషయం కాఫీ యాజమాన్యం గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. నవంబర్ 2024 జరిగిన ఒప్పందం తక్షణమే అమలు చేయాలని ప్లాంటేషన్ కండక్టర్ నియామకం చేపట్టాలని హెల్పర్లకు కనీసం 26 వేల రూపాయలు ఇవ్వాలని హెల్పర్లు తక్షణమే నియామకం చేపట్టాలి కాఫీ కార్మికులకు ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో మినిమం వేజ్ ప్రకారం పెంచవలసిన కూలీ పళ్ళ సేకరణ రేట్లు ముందుగా ప్రకటన చేయాలి విశాఖ ఉమ్మడి జిల్లా పరిధిలో ఏజెన్సీ ప్రాంతాల్లో పదివేల ఎకరాలను పరిధిలో వేలాదిమంది కార్మికులు సీజన్ లో కాఫీ కార్మికులు తోటలో పనిచేస్తున్నప్పటికీ నేటికి కనీసం జీతం ఇవ్వడం లేదు జిల్లాల విభజన అనంతరం అల్లూరి సీతారామ జిల్లాలో ప్రధానంగా కాఫీ తోటలో వాణిజ్య పంటగా ఈరోజు అంతర్జాతీయ ఖ్యాతి పొందినప్పటికీ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కార్మికులకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వకపోగా పని భారంతో కొట్టుమిట్టుతున్నారు గతంలో క్షేత్రస్థాయిలో వివిధ విభాగాల్లో ఫీల్డ్ సిబ్బంది సుమారు 300 వరకు ఉండేవారు ఉద్యోగ విరమణ కారణాలతో ఖాళీ పూరించకపోవడంతో ఉన్నటువంటి సిబ్బందిపై పని భారంపడుతుంది కార్మికుల నివాస గృహాలు రిపేరు గుర్తింపు కార్డులు ఇన్సూరెన్స్ కల్పించాలని తోటల్లో ప్రమాదం జరిగితే మెడికల్ ఖర్చులు యాజమాన్యమే చెల్లించాలి , ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు ఎన్ కనకపల్లి ప్రధాన కార్యదర్శి ఎల్ సుందరరావు పాల్గొన్నారు

## డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్. 20 పెన్ పవర్.**ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాలకు మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విలేకరులతో మాట్లాడుతూ ఆర్థిక శాఖ నిధులు మునిసింది.కానీ ఇంతవరకు వసతి గృహాలకు సుమారుగా.మూడు నెలలు బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదని ఆయన అన్నారు. దీనితో వసతి గృహాల్లో ఉన్న సిబ్బందులు అలాగే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని. గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్ అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వసతి గృహాలకు. పెండింగులో ఉన్న డైట్ బిల్లులను వెంటనే చెల్లించాలని పల్ల సురేష్ డిమాండ్ చేశారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**దుంబ్రిగూడ,పెన్ పవర్,ఏప్రిల్ 20:-** మండలంలో స్థానిక కిదారి భవనంలో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75 వ జన్మదిన వేడుకలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు మాట్లాడుతూ ఇలాగే బాబు గారు ఆరోగ్యంగా ఉంటూ రాష్ట్ర పాలనా చేయాలని,75 ఏళ్ళ వచ్చినా అలుపు లేకుండా రాష్ట్ర ప్రజలా గురించి అలుపెరగని ప్రజా నాయకుడు చంద్రబాబే అని కొనియాడారు. ఈ కార్యక్రమములో అరకు మాజీ సర్పంచ్ చటారి వెంకటరావు, కంద్రమ్ మాజీ సర్పంచ్ ఆనంద్,టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి స్వామి, మండల యువ నాయకుడు రాజ్ కుమార్,భూత్,మరియు యూనిట్ ఇన్చార్జిలు, జక్కయ్య,సింహాద్రి,చిరంజీవి,కార్యకర్తలు, నాయకులు,పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర రహదారి పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 20:**అల్లూరి జిల్లా ఆర్వీ నగర్–పాలగెడ్డ అంతరాష్ట్ర రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దారకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు.దారకొండ పంచాయతీ హనుమాన్ జంక్షన్ నుండి దారకొండ వరకు భారీర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకుడు,గాలికొండ ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం ఈ రహదారిపై దశాబ్దాలుగా కొనసాగుతుందని, దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు ప్రశ్నించినా వారు నుంచి స్పందన శూన్యమని అన్నారు. డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాసు మాట్లాడుతూ వారం పది రోజుల్లో ఆర్వీ నగర్– పాలగెడ్డ పనులు ప్రారంభించక పోతే పోలీసు అధికారుల అనుమతితో మండల వ్యాప్తంగా బంద్ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.అలాగే గంగవరం,అగ్రహారం,చోడిరాయి వంతెనలకు వెంటనే మరమ్మతులు చేయాలని, గత ఏడాది తుపాను కారణంగా ముంపుకు గురైన భూములకు వెంటనే నష్టపరిహారం అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుమ్మిరేవుల, దుప్పిలవాడ మాజీ సర్పంచులు బాబూరావు, అల్లంకి రాజు,మండల సిపిఎం నాయకులు కోటేశ్వరరావు. మండల జనసేన నాయకులు సిద్దార్థ మార్క్,దారకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లుదొర, సొన్ను, బాబూరావు తో ఆదివాసీ ట్రస్ట్ సభ్యులు,ఇతర సంఘాల నేతలు,వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు గారి జన్మదిన వేడుకలు..



**పెన్ పవర్ ఏప్రిల్ 20 :** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎల్విన్ పేట కూడలిలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే వినాయకుని గుడిలో నారా చంద్రబాబు పేరున అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా భగవంతున్ని కోరుకున్నానని ఆమె అన్నారు . క్యాంప్ కార్యాలయంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. మహిళలకు చీరలు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, పల్లా రాంబాబు, జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, నాయకులు దేవకోటి వెంకట నాయుడు, నందివాడ కృష్ణబాబు, వెంపటాపు భారతమ్మ, అద్దాకుల నరేష్, నిమ్మక సింహాచలం, శ్రీనివాసరావు, సుబ్బలక్ష్మి రంజిత్ కుమార్ నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.





**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 20.పెన్ పవర్.** మండలంలో గల స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ సర్వీస్ ను ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఈ అంబులెన్స్ సర్వీస్ ను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని.అలాగే ఇలాంటి అవకాశం ఏ ప్రభుత్వం ఇవ్వదని అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని.ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్రావు, జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు. దొంకాడ రామకృష్ణ, నిమ్మక సింహాచలం, కూటమి నాయకులు, మరియు. వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం లో ఘనంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు....







- ప్రపంచ చరిత్రలో అరుదైన నాయకుడు చంద్రబాబు.....
- తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ.......
- నవ్యాంధ్ర సాధకుడు,ఉపాధ్యాయ డిఎస్సి రూపశిల్పి నారా చంద్రబాబు నాయుడు.....
- మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ

**నాతవరం,పెన్ పవర్ (ఏప్రిల్ 20):** నారా చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు ప్రపంచ చరిత్రలో చాలా అరుదుగా కనిపిస్తారని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కనక సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రమైన నాతవరంలో గల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందుపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నవ్యాంధ్ర సాధకుడు,ఉపాధ్యాయ డీఎస్సీ రూపశిల్పి రాజధాని అమరావతి నిర్మాణకర్త నారా చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు.అటువంటి నాయకుడు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రి స్థాయి ఆలోచనలు అందజేయగల నాయకులలో చంద్రబాబు నాయుడు ఒకరిని,విజన్ ఉన్న నాయకుడు అని,ఒక ప్రాంతీయ పార్టీ నుంచి దేశ రాజకీయాలు శాసించే స్థాయికి ఎదిగిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆయన అన్నారు.చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని,ప్రజల దీవెనలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేవుడు,మాజీ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇనుప సప్పల సత్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు పారుపల్లి వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొరుబిల్లి మణి,తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు,టిడిపి సీనియర్ నాయకులు యర్రా కాశి విశ్వేశ్వరరావు (కాశి), గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు శెట్టి నానాజీ,మండల వైస్ ప్రెసిడెంట్ జీవిరెడ్డి రాజుబాబు,మండల యస్.సి సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు,మాజీ ఎంపీటీసీ వీసం చిట్టిబాబు,పినిరెడ్డి పండు,అంకంరెడ్డి శివ,వనిమిన రామకృష్ణ,కొత్త సతీష్,పినిరెడ్డి శ్రీను,మహిళా కార్యకర్తలకు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టులో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుక





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 20.** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకను టీడీపీ పార్టీ ముంచంగిపుట్టు నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడిపి మండల కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 75వ వజ్రోత్సవ పుట్టినరోజు శుభాకాంక్షలు మండలం తరుపున తెలుపుతున్నమన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజల గుండెచప్పుడని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతుందన్నారు. చంద్రన్న విజన్ ఉన్న నాయకుడని, నవ్యంధ్రప్రదేశ్ నిర్మాతగా అహర్నిశలు శ్రమించి, పనిలో చూపే ఉత్సాహం రాష్ట్రా భవిష్యత్ కు బంగారు బాటలు వేస్తున్నారన్నారు. భగవంతుడు సంపూర్ణ ఆయుషు, ఆరోగ్యం, ఆనందం ప్రసాదించాలని కోరుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎస్ బాబూజీ, అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, జోలపుట్టు మాజీ సర్పంచ్ వి రామస్వామి, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ్, టీడిపి మాజీ మండల ఉపాధ్యక్షులు ఆర్ కొండలరావు, మండల మాజీ కార్యదర్శి ఎన్ శంకర్ రావు, సర్పంచ్ లు, వి లక్ష్మణ్, కె శివశంకర్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి కామేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి మజ్జి చిన్ని బాబు, యూనిట్ ఇన్చార్జిలు కె కామరాజు, ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ సమాజం లో అదనపు భవనం, త్రాగునిటీ కేంద్రం, నూతన గ్రంథాలయం ఆవిష్కరణ ఎమ్మెల్యే



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 20:** చరిత్రను తిరగరాసే పేరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా చోడవరం లో ప్రేమసమాజం లో అదనపు భవనాలు, సోలార్ ఎలక్ట్రిసిటీ ప్లాంట్, సురక్షిత త్రాగునీటి కేంద్రం, గ్రంథాలయం నూతన ఆవిష్కరణ కార్యక్రమంలో లిచోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు పాల్గొనడం జరిగింది. అలానే రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు , రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ నాగ గంగాధర్, అనకాపల్లి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు యలక మల్లి బాబు , చోడవరం ఎంపీటీసీ కొట్టాపు చిన్నా , ఎక్స్ ఎంపీపీ గునూరు పెద్ద బాబు ,గునూరు పెద్ద అచ్చిబాబు ,చోడవరం టౌన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు , చోడవరం శివాలయం చైర్మన్ గునూరు సురేష్ , చోడవరం వినాయక టెంపుల్ చైర్మన్ పశుమూర్తి సాంబ ,పప్పు శ్రీను, చోడవరం టౌన్ యువ నాయకుడు సకూరు కోటేశ్వరరావు ,ఎంపీటీసీ నాయుడు ,కోటవీధి వార్డ్ మెంబర్ పట్నాల సంతోష్ శేషు ,చోడవరం గర్ల్స్ హై స్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య,సత్తిబాబు అలానే ప్రేమ సమాజం కమిటీ మెంబెర్స్ %ఁ% పెద్దలు చోడవరం 32 పంచాయతీ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని విజవంతం చెయ్యడం జరిగింది.

# ఏపీ అభివృద్ధిలో చంద్రబాబు పాత్ర కీలకం



గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 20

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.దయాల్ నగర్ పార్టీ కార్యాలయంలో వార్డు నేతల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న చంద్రబాబుకు దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు.ఆర్థికంగా నష్టపోయిన ఏపీకి ఊపిరి పోస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా ఆయన చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు కర్రి కృష్ణ,జగదీష్,చిన్న,ఈశ్వరరావు,సుజాత,కామేశ్వరరావు,సురేశ్,ఆర్మీ శివ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సి యం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు.

**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 20**

మహా విశాఖ నగర పాలక సంస్థ 87 వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జనసేన వార్డు అధ్యక్షులు సిరసపల్లి కనకరాజు,సెక్రెటరీ సత్తిబాబు, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, డీవీ అప్పారావు,కాండ్రేగుల శ్రీనివాస్ నాయుడు, పావాడ రమణమూర్తి, కణితి ఈశ్వరరావు,డీవీ




సూరిబాబు,ఆనంద్ కుమార్, ద్రోణద్రి అప్పలనాయుడు,జీవీ రమణ, జనసేన నాయకులు కర్రి నర్సింగరావు,భాస్కర్ రావు, మల్లా రాము,కనకసత్యం, భాగ్య లక్ష్మి, మురళి,గండేపల్లి రాము, చొప్పా నూకరాజు, కడుపుట్ల శ్రీను,జాన్ రమేష్, అలీ,కర్రి నారాయణ రావు,కర్రి కృష్ణ, మింది గోవిందా, కళ్యాణ్ చక్రవర్తి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు యొక్క మరణ, పునరుద్ధానములను ప్రస్తుతించుటయే.ఈస్టర్ ...



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 20.పెన్ పవర్ :** ఈస్టర్ యొక్క పర్వ దినాన్ని పురస్కరించుకొని అగాపే సంపూర్ణ సువార్త సంఘాలన్నీ.ఉమ్మడిగా కేంద్ర సంఘం అయినటువంటి దిగువమండ గ్రామం లో ఆదివారం నాడు యేసునాథుని ఆరాధించడం జరిగింది. ఈ కార్యక్రమానికి.కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకులు చిన్నారావు. మరియు పార్వతీపురం మన్యం జిల్లా ఓఫీర్ మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ అధికార ప్రతినిధి.పాస్టర్.వి.నిరీక్షణ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వి.నిరీక్షణ కుమార్ మాట్లాడుతూ.

పునరుత్థానమును జీవమును నేనేబీ నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకునుబీ

బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. అని ఆయన వివరిస్తూ.లోక కళ్యాణార్ధమై ప్రపంచ మానవాలి పాపపరిహారార్ధమై సిలువలో మరణించి సమాధి చేయబడి తిరిగి మూడవ దినమున లేచి ప్రజలందరిని మొక్షానికి చేరావేసే దేవుడైనటువంటి యేసు నందు

విశ్వాసం ఉంచువారు యేసువలె పునరుద్దానం చెందుతారని ఆయన అన్నారు.మరియు కాంగ్రెస్ పార్టీ కో- ఆర్డినేటర్ అడ్డకుల చిన్నారావు. సార్వాత్రిక సంఘాలకు, సేవకులకు, విశ్వాసులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో పాస్టర్ పాలక సురేష్ కుమార్, సంఘ పెద్దలు అయినటువంటి మహిమ కుమార్, ఇస్సాకు, కాలేబు, దీనమ్మ, విమల మరియు తదితరులు పాల్గొన్నారు..

# నర్సీపట్నంలో ఘనంగా సిఎం పుట్టినరోజు వేడుకలు



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఏప్రెల్ 20) :** నర్సీపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు వేడుకలను తెలుగు తమ్ముళ్ళు ఘనంగా నిర్వహించారు. అబీద్ సెంటర్లో జరిగిన వేడుకలకు 25వ వార్డు కౌన్సిలర్, స్పీకర్ అయ్యన్న తనయుడు చింతకాయల రాజేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. చంద్రబాబు 75వ జన్మదినోత్సం సందర్భంగా 75 కేజీల భారీ కేక్ ను సిద్దం చేశారు. రాజేష్ కేక్ ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు ప్రతిపాదించిన పి4 మోడల్ ద్వారా, 2047 నాటికి మున్సిపాలిటీ మరియు గ్రామంలోని కొన్ని పేదరిక కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను అంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో 24 వ వార్డుకు సంబంధించిన పిల్లి మహేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,18,000/- రూపాయల చెక్కును రాజేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలకు, అభిమానులకు విందు భోజనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు




**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 20**

తెలుగుదేశం పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలమేరకు వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు. బైపల్లి గాంధీ అధ్యక్షతన గాజువాక 65వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యవర్గం ఆధ్వర్యంలో బీసీ రోడ్డు వద్దనున్న స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి వార్డ్ నాయకులు పూలమాలలు వేసి. క్లస్టర్ ఇంచార్జ్ అంగ కృష్ణ.గాజువాక బీసీ సెల్ కార్యదర్శి పోతున్న వెంకటేశ్వరరావు . గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సరగడం సుజాత, విశాఖ పార్లమెంటరీ మహిళా అధికారి ప్రతినిధి సమిడి ఉమా పూలమాలలు వేసి మన్ననం చేసుకున్నారు . అనంతరం నారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించు కొని కేక్ కట్ ఆనందం పంచుకున్నారు . స్థానికులకు పండ్లు తీపి మిఠాయిలు పంచి జన్మదిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు . వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోని నడిపించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని అది చంద్రబాబు నాయుడు కే సాధ్యమని నిరుపేదల కొరకు పి4 కార్యక్రమాన్ని కారం చుట్టారని తెలిపారు బైపిల్లి గాంధీ మాట్లాడుతూ ఆ దేవుడు ఆశీస్సులు మా కార్యకర్తల ఆయుస్సుతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చంద్రబాబు నాయుడు జీవించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ అంగకృష్ణ, దాట్ల శ్రీనివాసరాజు, సింగంపల్లి దేముడు, కంచిపాటి అప్పలరాజు,రట్టి సంతోష్, దార విజయ్, విల్లా శివ,కొట్టిన కాశీ విశ్వనాథం,విశాఖ జిల్లా అధికార మహిళా ప్రతినిధి సమ్మిడి ఉమ, కొట్టిన శ్రీలక్ష్మి రట్టి జయమ్మ, బోసర శాంతి, కొత్తకోట ఉష, మలైట్టి లక్ష్మీ నాయకులు వార్డు నాయకులు అశోక్ నగర్ కమిటీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# దేవరపల్లి లో ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 20:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దేవరపల్లి పంచాయతీ కేంద్రంలో ఆంజనేయస్వామి గుడి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ బుజ్జిబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, ఏపీ టూరిజం డైరెక్టర్ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజకీయ దురంధరుడు, దర్శనీకుడు, అభివృద్ధి సృష్టికర్త అయినా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిటీ ఇంచార్జ్ లకే రామారావు,యువ నాయకులు శ్రీ బాల రుద్ర శ్రీనివాసరావు, పాడి శ్రీనివాస్, మహిళలు యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




**పద్మనాభం, పెన్ పవర్, ఏప్రిల్ 18 :** మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం చంద్రబాబు చిత్రపటా న్ని ఏర్పాటు చేసి పూలతో అభిషేకం చేసి కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు తెలియజే శారు ఈ సందర్భంగా పలువురికి స్వీట్లు పంపి ణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కె లీ లావతి మాజీ జడ్పిటిసి ఓకే దామోదర్ రావు కృష్ణాపురం ఎంపీటీసీ కే లక్ష్మీ నాయుడు. గద్ద ప్రసాదు గంగరాజు జి మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు.




**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 20:** ఈస్టర్ పండుగను పురస్కరించుకుని ఆదివారం తెల్లవారుజామున మండలంలోని పలు గ్రామాలలో క్రైస్తవులు శ్మశానవాటికల వద్దకు చేరుకుని వారి కుటుంబ సభ్యుల సమాధులను ప్రత్యేకంగా అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు నిర్వహించారు. జొన్నాడ గ్రామంలోని ఎంబిఎం బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో పాస్టర్ పి చంద్రశేఖర్ తో వందలాది మంది క్రైస్తవ విశ్వాసులు కలిసి కొవ్వొత్తులతో ప్రదర్శనగా గోదావరి లంక భూముల్లో ఉన్న శ్మశానవాటికకు చేరుకుని ప్రార్థనలు చేశారు. ప్రభువైన ఏసుక్రీస్తు సమాధి నుంచి తిరిగి లేచినరోజు క్రైస్తవులకు పెద్ద పండుగ అని పాస్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. అనంతరం ఈస్టర్ సందర్భంగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. అధికసంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఉత్తమ ర్యాంకు సాధించిన మట్టిలో మాణిక్యానికి డీటీవో సత్కారం



**ఆలమూరు,పెన్ పవర్,ఏప్రిల్ 20 :** ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా 374వ ర్యాంకు సాధించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన అడపా వీర వినోద్ ను జిల్లా రవాణా శాఖ అధికారి(డిటీవో) శ్రీనివాస్ సత్కరించారు. పేదింటి పేపర్ బాయ్ కుమారుడు ఇంత అద్భుతమైన ఫలితాలు సాధించారని పత్రికల్లో చూసిన డిటివో ఆదివారం చెముడులంక ఆ విద్యార్థి ఇంటికి వచ్చారు. విద్యార్థి వినోద్ తో పాటు తల్లిదండ్రులు గోవిందు,నాగదేవిలను శాలువాలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి కుటుంబానికి అండగా నిలవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత ఫలితాలు సాధించడం ఎంతో అభినందనీయన్నారు. మేధావులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. ఉన్నత చదువులు చదివే పేదింటి చిన్నారులంటే తనకెంతో ఇష్టమని అందుకునే అభినందించడానికి స్వయంగా వచ్చినట్లు డిటివో శ్రీనివాస్ తెలిపారు.

## రామాంజనేయ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**ఆలమూరు, పెన్ పవర్,ఏప్రిల్ 20** మండలంలోని మూలస్థాన అగ్రహారం మెయిన్ రోడ్లో గ్రామ పంచాయతీ దగ్గర ప్రధాన కాలువ వద్దున ఉన్న శ్రీరామ, శ్రీవీరాంజనేయ స్వామి వార్ల ఆలయ పునః నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శంకుస్థాపన కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, నియోజకవర్గ సీనియర్ నాయకులు తమలంపూడి రామకృష్ణరెడ్డి, ఆకుల రామకృష్ణ, మండల నాయకులు సలాది జయ ప్రకాష్ నారాయణ, ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరావు, తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో ఆలయ కమిటీ వారందరికీ ఘన స్వాగతం పలికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### మండలంలో ఘనంగా బాబు పుట్టిన రోజు వేడుకలు





**కాజులూరు,పెన్పవర్, ఏప్రిల్20:**మండల పరిధిలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కూటమి నేతలు ,పార్టీ కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వజ్రోత్సవ పుట్టిన రోజు వేడుకలను ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి గొల్లపాలెం కాజులూరు సెంటర్‌లో చంద్రబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని పార్టీ నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం చంద్రబాబు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం గొల్లపాలెం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన కంటిసమస్య రోగులకు పళ్లు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సనపల ధనరాజు,కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, శీల సర్పంచ్ కోమలి వెంకటరమణ, అంగర కృష్ణ, అంగర శ్రీను,దాసరి బాబులు,నక్కా శ్రీను, తాడి మాచారెడ్డి,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ ఆలయ పునః నిర్మాణం,విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే బండారుకు స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు...





**ఆలమూరు, పెన్ పవర్,ఏప్రిల్ 20:** ఆలమూరు మండలంలోని కలవచర్ల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామస్వామి ఆలయ పునః నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో కొత్తపేట నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆలయంలో గత రెండు రోజులుగా విశిష్ట పూజలు అర్చక బృందంచే నిర్వహించారు. మూడవరోజు ఆదివారం శాస్త్రోర్థకంగా భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. శిఖర ప్రతిష్ట చేసి కలశానికి కుంభాభిషేకం నిర్వహించారు. ధన, ధాన్యాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం సభ్యుల దంపతులు విగ్రహ ప్రతిష్ట చేయగా శాసనసభ్యులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మండల నాయకులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఎమ్మెల్యే బండారుకు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి పాపారావు,ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరావు, వక్కపట్ల లక్ష్మణరావు,వడ్డి వెంకన్న , గుంటూరు సత్యనారాయణ,వనుం శ్రీను,గుత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### టిడిపి మండల కమిటీ నాయకులు కార్యకర్తలు





**వి.ఆర్.పురం పెన్.పవర్.ఏప్రిల్.20**
రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి,టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శి లు ఆచంట శ్రీనివాసరావు,బురక కన్నారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ.పుట్టిన రోజు వేడుకలను టిడిపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రేఖపల్లి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం కేక్ కటింగ్ చేసి,ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో సమ సమాజ మానవత్వపు భావనలతో,సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో,రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారు. రాజకీయ చతురత,పరిపాలనా దక్షత,ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని,సి.బి.ఎన్.ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అండ్రంగి డ్రైన్ పై వంతెన నిర్మాణం చేపట్టాలి




**కాజులూరు,పెన్ పవర్, ఏప్రిల్ 20:** మండల పరిధిలోని కాజులూరు -దుగ్గుదూరు గ్రామాలకు సంబంధించి అండ్రంగి మురుగు కాలువ పై ఉన్న వంతెన శిధిలావస్థ దశలో ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో పాత వంతెన అలాఉంచి డ్రైన్ దిగువ భాగంలో తాత్కాలిక కల్వర్టు వేశారు. ప్రస్తుతం ఐదేళ్లుగా ఆటోలు,బైక్ లు వెలుతున్నాయి. అయితే భారీ వాహనాలు వెళ్లేందుకు వీలు పడటంలేదు. ఎన్నికల ముందు రోడ్డు సమస్య స్థానిక రైతులు, గ్రామస్తులు కూటమి నాయకులు దృష్టిలో పెట్టారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి సుభాష్ హామీ ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉంటే గొల్లపాలెం -కుయ్యేరు రోడ్డు పనులు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని గ్రామస్తులు భావించారు. అయితే రోడ్డు పనులు అనుకున్నంత వేగంగా జరగకపోవడంతో స్థానికుల్లో ఆందోళన మొదలైంది. మరో రెండు నెలలు దాటితే అడపా దడపా వర్షాలు పడతాయి. పై నుంచి వచ్చే నీరు అక్కడే చేరుకోవడంతో తాత్కాలికంగా వేసిన కల్వర్టు పూర్తిగా మునిగి పోతుంది. అప్పుడు పాతదీ పోయే,కొత్తదేమీ పోయే పరిస్థితి ఏర్పడుతుందని స్థానిక రైతులు వాపోతున్నారు. రోడ్డు మాట ఎలా ఉన్నా తమకు ముందు వంతెన నిర్మాణం చేపట్టాలని జిల్లా కౌలు రైతుల సంఘం కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. ఆదివారం దుగ్గుదుర్రులో అండ్రంగి డ్రైన్ పై గల వంతెన సుమారు ఏడు సంవత్సరాల క్రితం శిలావస్థలో ఉంది. ఈ తాత్కాలిక కల్వర్టు మీదుగా సుమారు 5వేల ఎకరాలు నీరు దిగాల్సి ఉండగా తొలకర్లో వర్షాలతో నీరు పారక వేల ఎకరాలు నష్టాల బారిన పడుతున్నా యని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ వంతెన నిర్మాణం పై దృష్టి పెట్టి రైతులు, మండలం లోని ప్రజల ఇబ్బందులను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే మండలంలో గల మురుగు కాలవలు అన్ని బాగు చేయాలని మండలంలో గ్రామాలను కలిపే రోడ్లను వెంటనే ఆధునికరించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో రెండు సార్లు కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసినప్పటికీ ప్రభుత్వం వంతెన నిర్మాణం చేపట్టలేదని గుర్తు చేశారు. వంతెన నిర్మాణం జరగకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారిందని పేర్కొన్నారు. అలాగే మండలంలో మురుగు కాలవలు బాగు చేయక ఒక మాదిరి వర్షానికి పంట పొలాలు పాడవుతున్నాయని ఏ ప్రభుత్వం వచ్చినా మండలంలో ఏ పనులు చురుకుగా సాగడం లేదని అలాగే గ్రామాలను కలిపే రోడ్లు పాడై అరకొర రోడ్లుమాత్రమే వేస్తున్నారని,ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే మంత్రి సుభాష్ చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి బుడితి ప్రభాకర్ , రైతులు పాల్గొన్నారు.

# ఆ జట్టు కాన్ఫిడెన్స్ పెరిగింది.. ఐపీఎల్ 2025 గెలుస్తుంది





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సక్సెస్ ఫుల్ గా దూసుకెల్తూ క్రికెట్ అభిమానులకు ఎంటర్ మెంట్ ఇస్తోంది. దాదాపు నెల రోజుల పాటు జరుగుతూ వస్తున్న ఈ సీజన్ ఐపీఎల్ లో ఫస్ట్ హాఫ్ ముగిసింది. అని జట్లు సగం మ్యాచ్ లు ఆడేశాయి. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, గుజరాత్ 10 పాయింట్లతో టాప్-3లో ఉండగా.. లక్నో సూపర్ జయింట్స్ 8 పాయింట్లతో ప్లే ఆఫ్ రేస్ లో ఉంది. ఎన్నో అంచనాల మధ్య బరిలోకి దిగిన చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో చివర్లో ఉన్నాయి. అయితే ఐపీఎల్ లో చివరి వరకు ఏ జట్టు ప్లే ఆఫ్ కు వెళ్తుందో చెప్పడం కష్టం. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రమే ఏకంగా ఐపీఎల్ ట్రోఫీ ఏ జట్టు గెలుస్తుందో జోస్యం చెప్పాడు. ఐపీఎల్ 2025 ట్రోఫీని పంజాబ్ కింగ్స్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. హర్భజన్ తన యూ ట్యూబ్ ఛానల్ లో మాట్లాడుతూ.. "కోల్‌కతా నైట్ రైడర్స్‌పై పంజాబ్ కింగ్స్ సాధించిన విజయం వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఐపీఎల్ 2025 ట్రోఫీని పంజాబ్ కింగ్స్ గెలుచుకుంటుంది. ఒక జట్టు ఓడిపోయే మ్యాచ్ లో గెలిచినప్పుడు ఆ కాన్ఫిడెన్స్ చాలా బలాన్ని ఇస్తుంది. ఈ సంవత్సరం పంజాబ్ బాగా ఆడుతుందని భావిస్తున్నాను". అని ఈ మాజీ స్పిన్నర్ తెలిపాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ఆడిన 7 మ్యాచ్ ల్లో 5 విజయాలు సాధించి 10 పాయింట్లతో టేబుల్ టాప్ 3 లో కొనసాగుతుంది. శ్రేయాస్ అయ్యర్ సారధ్యంలోని పంజాబ్ కింగ్స్.. ఈ సారి చాలా బలంగా కనిపిస్తుంది. గత సీజన్ లో కోల్ కతా నైట్ రైడర్స్ కు ఐపీఎల్ టైటిల్ అందించిన అయ్యర్ పై ఈ సారి పంజాబ్ భారీగానే అసలు పెట్టుకుంది. మరో 7 మ్యాచ్ ల్లో 3 గెలిచినా పంజాబ్ ప్లే ఆఫ్స్ కు అర్హత సాధిస్తుంది.

# సూపర్ ఓవర్ అంటే నాకు ఇష్టం లేదు.. అందుకే ఫైనల్లో రిస్క్ చేశాను

**హైదరాబాద్ పెన్ పవర్:** 2019 ఐపీఎల్ ఫైనల్.. ముంబై ఇండియన్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్. చివరి ఓవర్ లో చెన్నై విజయానికి 9 పరుగులు కావాలి. అప్పటివరకు 80 పరుగులు అద్భుతంగా పోరాడిన వాట్సన్ ఔట్.. గెలవాలంటే మరో 2 బంతుల్లో 4 పరుగులు చేయాలి. మలింగా వేసిన ఫుల్ టాస్ కు శార్దూల్ ఠాకూర్ రెండు పరుగులు తీశాడు. చివరి బంతికి రెండు పరుగులు చేయాలి. ఈ దశలో మలింగా వేసిన స్లో యార్కర్ కు శార్దూల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. అంతే.. ముంబై ఒక్క పరుగు తేడాతో ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. మరోవైపు చెన్నై అలాగే షాక్ లో ఉండిపోయింది. ఫైనల్ తర్వాత అందరూ మలింగా బౌలింగ్ ను మెచ్చుకున్నారు. ఐపీఎల్ లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బౌలర్లలో మలింగా ఒకడు. అయితే చివరి బంతికి రెండు పరుగులు కావాల్సిన దశలో మలింగా వేసిన స్లో యార్కర్ రోహిత్ ఇచ్చిన ఐడియా అంట. ఈ విషయాన్ని ఇటీవలే రోహిత్ శర్మ స్వయంగా వెల్లడించాడు. జతిన్ సప్రుతో జరిగిన ఇంటర్వ్యూలో రోహిత్ మాటాడుతూ.. "నా స్నేహితుడు (శార్దూల్ ఠాకూర్) నా ముందు ఆడుతున్నాడు. అతను ఎలా బ్యాటింగ్ చేస్తాడో.. అతని బ్యాట్ ఎలా స్వింగ్ అవుతుందో నాకు తెలుసు. చివరి బంతిని ఎలా వేయబోతున్నావో అని మలింగాను అడిగాను. అతను "నేను యార్కర్ వేస్తాను, బంతి రివర్స్ అవుతోంది" అని అన్నాడు. అందుకు నేను యార్కర్ మంచి ఆప్షన్. కానీ అతని బ్యాట్ కు ఇన్సైడ్ ఎడ్జ్ వస్తే ఫోర్ వెళ్తుంది. స్లో యార్కర్ వేయడం బెస్ట్ ఆప్షన్ అని..అతను సిక్స్ కొట్టినా పర్వాలేదు అని మలింగతో చెప్పాను. మ్యాచ్ ను సూపర్ ఓవర్ వరకు తీసుకెళ్లడం నాకు ఇష్టం లేదు. అందుకే రిస్క్ చేశాను". అని హెూస్ట్ జతిన్ సప్రూతో జరిగిన ఇంటర్వ్యూలో రోహిత్ శర్మ అన్నారు. మలింగా స్లో యార్కర్ వేయడంతో శార్దూల్ ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔటయ్యాడు.



# పడిక్కల్ మాస్, కోహ్లీ క్లాస్... పంజాబ్ పై ఆర్సీబీ ఈజీ విక్టరీ



పంజాబ్ కింగ్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 7 వికెట్ల తేడాతో విజయం

విరాట్ కోహ్లీ (73లి) అజేయ అర్ధశతకం, దేవదత్ పడిక్కల్ (61) మెరుపు ఇన్నింగ్స్

పంజాబ్ కింగ్స్ స్కోరు 20 ఓవర్లలో 157/6

18.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరో విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) జట్టుపై ఆర్‌సీబీ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ (73 నాటౌట్‌బీ 54 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), దేవదత్ పడిక్కల్ (61బీ 35 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులు) అద్భుత అర్ధశతకాలతో రాణించడంతో ఆర్‌సీబీ సులభంగా లక్ష్యాన్ని ఛేదించింది. 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌సీబీకి తొలి ఓవర్‌లోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫిలిప్ సాల్ట్ (1) అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే, క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్, మరో ఎండ్‌లో ఉన్న విరాట్ కోహ్లీతో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ముఖ్యంగా పడిక్కల్ దూకుడుగా ఆడి పంజాబ్ బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. కోహ్లీ, పడిక్కల్ కలిసి రెండో వికెట్‌కు కీలకమైన 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పడిక్కల్ ఔటైన తర్వాత వచ్చిన కెప్టెన్ రజత్ పాటిదార్ (12) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అయితే, విరాట్ కోహ్లీ చివరి వరకు క్రీజులో నిలిచి, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఆర్‌సీబీ 18.5 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 159 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, యజ్వేంద్ర చాహల్ తలో వికెట్ పడగొట్టారు.



## నేహా మాలిక్ బ్లాక్ డ్రెస్ లో అదరగొట్టింది

# 'బలగం' వేణు 'ఎల్లమ్మ' కోసం వెన్నెలని దించేస్తున్నారా?





జాక్‌లో వైష్ణవి చైతన్య: ఎ రొమాన్స్ దట్ విల్ లీవ్ యు బ్రీత్‌లెస్

ఇంటిపెద్ద మరణం చుట్టూ అల్లుకున్నకథతో కమెడియన్ వేణు చేసిన మ్యాజిక్ ఇంతా అంతా కాదు. తొలి సారి దర్శకుడిగా మారి వేణు తెరకెక్కించి ప్రియదర్శ ప్రధాన పాత్రలో రూపొందించిన మూవీ %-%బలగం%-%. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ప్రొడక్షన్‌లో చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలు లేకుండా నిర్మించిన ఈ సినిమా సంచలన విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా విమర్శకులని సైతం మెప్పించి అందరిచేత కంటనీరు పెట్టించింది. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ సినిమా దర్శకుడిగా వేణుకు మంచి గుర్తింపుని తెచ్చి పెట్టింది. %-%బలగం%-% లాంటి ఎమోషనల్ డ్రామా తరువాత వేణు ఎలాంటి సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తాడా? అని అంతా ఎదురు చూస్తున్న వేళ మళ్లీ ఓ మట్టికథతో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరచడానికి రెడీ అవుతున్నాడు వేణు. తను డైరెక్ట్ చేస్తున్న తాజా మూవీ %-%ఎల్లమ్మ%-%. ముందు నానిని ఈ ప్రాజెక్ట్ కోసం అనుకున్నారు కానీ కుదరకపోవడంతో ఆ స్థానంలో నితిన్‌ని ఫైనల్ చేసుకున్నారు. దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఎమోషనల్ డ్రామాని నిర్మించబోతున్నారు. హీరో నితిన్ మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గని స్థాయిలో దర్శకుడు వేణు ఈ సినిమాని డిజైన్ చేస్తున్నాడు. ఇప్పటికే రంగస్థల కళాకారుల్ని ఎంపిక చేసుకున్న వేణు ఇందులో హీరోయిన్‌గా సాయి పల్లవిని అనుకున్నారట. అయితే ఫైనల్‌గా కీర్తి సురేష్ ని ఎంపిక చేసుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. నటనకు ఆస్కారం ఉన్న క్యారెక్టర్ కావడం, మహానటి, దసరా సినిమాల్లో కీర్తి సురేష్ నటించిన తీరుకు ముగ్ధుడైన వేణు తననే ఫైనల్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇటీవలే కీర్తిసురేష్‌కు వేణు కథ వినిపించాడట. తన పాత్ర, దానికున్న ప్రాధాన్యత నచ్చడంతో కీర్తి సురేష్ %-%ఎల్లమ్మ%-%లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇంతకు ముందు నితిన్, కీర్తి సురేష్ కలిసి %-%రంగ్ దే%-% మూవీలో తొలిసారి నటించారు. %-%ఎల్లమ్మ%-% వీరిద్దరి కలయికలో రెండవ సినిమా కాబోతోంది. వర్? షాప్‌లు నిర్వహించి ఈ ఏడాది చివరలో షూటింగ్ ప్రారంభించి వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నారట

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com